

నేటి దినపత్రిక
# సూర్య
ఆదివారం
21 జనవరి
2024
పేజీలు 12
ప్రకాశం
బాపట్ల







# అట్టహాసంగా 'డిజె' జన్మదిన వేడుకలు



- ఒంగోలులో డిజే బర్త్‌డే సంబరాలు అదుర్స్
- అర్ధరాత్రి నుంచే బికే అపార్ట్‌మెంట్‌లో మొదలైన సంబరాలు
- తూర్పునాయుడుపాలెంలో తల్లిదండ్రుల ఆశీస్సులు, వల్లూరమ్మ గుడిలో ప్రత్యేక పూజలు
- మినీ స్టేడియం వద్ద నుంచి భారీ బైక్ ర్యాలీ
- విక్టరీ సింబల్‌తో అభిమానులకు దామచర్ల అభివాదం
- అడుగడుగునా జననీరాజనం, భారీ గజమాలతో ఘన సత్కారం
- ఎన్టీఆర్ భవన్‌లో కార్పొరేటర్లు భారీ కేక్ ఏర్పాటు
- శుభాకాంక్షలు తెలిపిన తెదేపా ప్రజాప్రతినిధులు, ఇన్‌ఛార్జిలు, జనసేన నేతలు, అభిమానులు
- 50 మంది పేద మహిళలకు తోపుడు బండ్లు పంపిణీ

6,7 లో...

## పొదుపు మహిళల
# సొమ్ము లూటీ

**రూ.30 లక్షలు కుమారుల ఖాతాకు తరలింపు**

**అర్ధరాత్రి కుమారులతో సహా వీవో పరారీ**

**సీసీని నిలదీసిన గ్రామస్థులు, పోలీసులకు ఫిర్యాదు**

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: ఒమ్మెవరంలో ఘరానా మోసం వెలుగుచూసింది. పొదుపు సంఘాలపై వీవోగా పని చేస్తున్న మాయలేడి రూ.30 లక్షలు గ్రామ సమాఖ్య ఖాతా నుంచి నగదు డ్రా చేసింది. ఆమె కుమారుల సహాయంతో అక్రమంగా నగదును దోచింది. దీనిపై అధికారులు విచారణ ప్రారంభించడంతో రాత్రికిరాత్రే గ్రామం నుంచి తల్లీ కుమారులు పరారయ్యారు. ఈ ఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని ఒమ్మెవరం గ్రామంలో ఇంచుమించు 30 పొదపు గ్రూపులున్నాయి. వీవోగా కోట అనిత పనిచేస్తున్నారు. ఈ క్రమంలో గత ఏడాది జూలైలో పొదపు మహిళలకు తెలియకుండా వారిపై నేరుగా స్త్రీనిధి రుణాలు తీసుకున్నారు. ఆ నగదు గ్రామ సమాఖ్య ఖాతాకు మళ్లించుకున్నారు. అనంతరం ఆ నగదును నేరుగా తన ఖాతాతో పాటు తన కుమారులు కోట వంశీకృష్ణ, కోట నితిన్ ఖాతాలకు మళ్లించారు. ఈ విషయాన్ని గ్రామంలో ఆరు నెలలపాటు గుట్టుగా కప్పెట్టేశారు. అయితే రికవరీ చేసే క్రమంలో గురువారం గ్రామానికి సీసీ కవిత





వచ్చారు. విచారణలో పొదపు మహిళలు తాము ఎలాంటి రుణం తీసుకోలేదని చెప్పారు. దీంతో సదరు వీవోను అధికారులు బాధ్యురాలిని చేశారు. దీనిపై విచారణ ప్రారంభం కావడంతో గురువారం రాత్రికిరాత్రే

మిగతా 3లో



12 లో...

## తెదేపా మేనిఫెస్టోలో మహిళలకు అగ్రస్థానం: ఎమ్మెల్యే గొట్టిపాటి

**ఒకటో వార్డులో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ**



## బీసీల వెన్ను విరస్తున్న జగన్‌రెడ్డి: ఉగ్ర

వివరాలు 9లో

## 11వ రోజుకు చేరిన న్యాయవాదుల రిలే నిరాహారదీక్షలు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన ఎ. పి. భూ హక్కుల చట్టంను తక్షణమే రద్దు చేయాలని కోరుతూ గుంటూరు జిల్లా బార్ ఫెడరేషన్ పిలుపు మేరకు బాపట్ల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న రిలే నిరాహారదీక్షలు శనివారం 11 వ రోజుకు చేరుకున్నాయి.రిలే నిరాహారదీక్షలో న్యాయ వాదులు .జి సువర్ణ నాగమోహిని, చొప్పకట్ల ఆంజనేయులు, ఎల్.వి.బ్రహ్మం, నిభానుపూడి శ్రీహరి ప్రకాష్ పాల్గొన్నారు. కార్యక్రమంలో బాపట్ల బార్ అసోసి యేషన్ అధ్యక్షుడు భీమా లీలాకృష్ణ న్యాయ వాదులు బండి రామమూర్తి నాయుడు, ఎస్.రవీంద్రబాబు, కత్తి.నాగలక్ష్మి, దుద్దుకూరి శ్రీరామమూర్తి, తాతా వెంకటేశ్వరరావు, ఫిలిప్11,బెజ్జం వెంకటేశ్వర్లు మరియు సీనియర్ న్యాయ వాదులు పాల్గొన్నారు.

## అర్చకుల భూములపై దేవాదాయశాఖకు సంబంధం ఉండకూడదు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ఫ్యూడల్ వ్యవస్థలోదేవాలయ అర్చకులకు ఇచ్చిన భూములపై,దేవాదాయ శాఖకు ఎలాంటి సంబంధం ఉండకూడదని జనతాదళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు తాతా సాయిబాబు అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పేరుకు దైవ సేవకులమని చెప్పుకుంటూ దేవాదాయశాఖ,ధర్మా దాయశాఖ అధికారులు పేద రైతులపై పగ సాధించడానికి కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. జమీందారులు,ధార్మిక విధానాలకు భూమిని ఇచ్చి ఉన్నారని ధార్మిక విధానంలో న్యాయం, ధర్మం,సత్యం లను నిత్యం మానవ సంబంధాలను గుర్తుచేస్తూ నడిపీస్తూ న్నారన్నారు.ఆనాడు కోర్టులు లేవని,దైవమే కోర్టని అర్చకులకు ఇచ్చిన భూమిని నేరస్తులుగా రుజువు చేయాలని,అనేక తప్పుడు కాగితాలు సృష్టించి రైతులకు గుండెపోటు తెప్పించే విధంగా రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి సత్యనారాయణ సంబంధిత అధికారులు వ్యవహరిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.పేద రైతుల పట్ల దేవాదాయ శాఖ తీరు ఇలాగే కొనసాగితే ఆత్మహత్య కైనా సిద్ధంగా ఉన్నారని సాయిబాబు ఈ సందర్భంగా ప్రస్తావించారు.

## అంగన్వాడీలకు సిఐటియు మద్దతు




దొనకొండ, మేజర్‌న్యూస్: స్థానిక బస్టాండ్ సెంటర్లో సీఐటీయూ మండల కార్యదర్శి చిరుపల్లి అంజయ్య ఆధ్వర్యంలో ప్రజాసంఘాలు అంగన్వాడీలకు మద్దతుగా శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా చిరుపల్లి అంజయ్య మాట్లాడుతూ గత 40 రోజుల నుండి అంగన్వాడి కార్యకర్తలు వారి వేతనం పెంచాలని వారి గ్రాడ్యుయేట్ ఇవ్వాలని సమ్మె చేస్తున్న వారిని పట్టించుకోకపోగా వారిపై ఎస్మా ప్రయోగించడం వారికి నోటీసులు ఇవ్వడం మంచి పద్ధతి కాదని విమర్శించారు. ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టినా భయపడకుండా అంగన్వాడి కార్యకర్తలు 40 రోజుల నుంచి కఠిన పోరాట దీక్ష చేస్తున్నారన్నారు జీతాలు పెంచమంటే ఐదు సంవత్సరాలకు ఒకసారి పెంచుతామని చెప్పటం ఈ ప్రభుత్వానికి సిగ్గుచేటు అని విమర్శించారు. ఆరు నెలలకు ఒకసారి సంవత్సరానికి ఒకసారి నిత్యవసర ధరలు పెంచి సామాన్యులపై భారం మోపడానికి ఈ ప్రభుత్వానికి ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇప్పటికైనా అంగన్వాడీ సమస్యలను పరిష్కరించాలని తస్మా ప్రయోగానికి ఇచ్చిన నోటీసులు వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అనిల్ సంతోష్, శ్రీకాంత్, ఉదయ్, కోటేష్, దావీదు, కర్ణ, కృష్ణ, తదితర ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకై కరపత్రాలు, గోడపత్రాలు ఆవిష్కరించిన జిల్లా సంయుక్త కలెక్టర్ శ్రీధర్



బాపట్ల, మేజర్‌న్యూస్: రహదారుల ప్రమాదాలు అరికట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని జిల్లా సంయుక్త కలెక్టర్ చామకూరి శ్రీధర్ తెలిపారు. 35వ జాతీయ రహదారుల భద్రతా మాసోత్సవాలకు సంబంధించి ప్రత్యేకంగా రూపొందించిన గోడ పత్రాలు, కరపత్రాలను కలెక్టరేట్ లోని జెసి ఛాంబర్ లో శనివారం ఆయన ఆవిష్కరించా రు. ప్రమాదాల నియంత్రణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా సంయుక్త కలెక్టర్ చెప్పారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడవడం అత్యంత ప్రమాదకరమన్నారు. మద్యం తాగి వాహనం నడప రాదని, రాష్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ చేయరాదని, అతివేగం అత్యంత ప్రమాదకరమన్నారు. పరిమితికి మించి ఆటోలలో ప్రయాణించరాదని, వాహనాలలో సీట్ బెల్ట్ ధరించి సురక్షితంగా గమ్యం చేరాలని కోరారు. ప్రమాదాల నివారణపై ప్రజలకు పలు సూచనలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. రహదారులపై ప్రమాదాలు జరిగితే గంటలోగా క్షతగాత్రులను సమీపంలోని వైద్యశాలకు స్వచ్ఛందంగా తరలించి ప్రజల ప్రాణాలు కాపాడాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రోడ్డు రవాణా శాఖ అధికారి కె చంద్రశేఖర్ రెడ్డి, మోటర్ వెహికల్ ఇన్ స్పెక్టర్లు డిబివి రంగారావు, ఎన్ ప్రసన్నకుమారి, సహాయ మోటర్ వెహికల్ ఇన్ స్పెక్టర్లు పి అంకమ్మరావు, కిషోర్ బాబు, ఏవో బి ఉషా, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల బెదిరింపులకు నోటీసులకు భయపడం



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు తహసీల్దారు కార్యాలయం వద్ద అంగన్వాడీలు నిర్వహి స్తున్న సమ్మె శనివారం నాటికి 40వ రోజు కొనసాగింది.చేతులు పట్టుకుని మేము ఐక్యతతో ఉన్నాం అధికారులు ఉద్యోగాల నుండి తొలగిస్తామని బెదిరింపులకు పాల్పడిన,నోటీసులు ఇచ్చిన సమస్యలు పరిష్కారం అయ్యేవరకు సమ్మెను కొనసాగిస్తామని తెలియజేశారు.ఈ సందర్భంగా భట్టిప్రోలు మండలం అంగన్వాడి సభ్యురాలు కాంతమ్మ మాట్లాడుతూ 40 రోజుల నుండి అంగన్వాడి మహిళలు రోడ్లమీద కూర్చు న్న విజయవాడలో రాష్ట్ర నాయకులు నాలుగు రోజుల నుండి నిరవధిక నిరాహార దీక్షలు చేస్తున్నారని,వారి ఆరో గ్యం క్షీణిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి కనిపించడం లేదన్నారు. అక్క,చెల్లెమ్మలు అని పిలిచి మా చేత ఓట్లు వేయించుకుని నేడు ఆ అక్క, చెల్లెమ్మలు సమస్యలు పరిష్కరించే దిశగా రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ముందుకు రావడం లేదని,ఇదే వైఖరి కొనసాగితే మా రాష్ట్ర నాయకులకు ఏదైనా జరిగితే, జగన్మోహన్ రెడ్డి ఇంటి దగ్గరికి వచ్చి ధర్నా చేస్తామని హెచ్చరిం చారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ భట్టిప్రోలు మండల నాయకులు రమాదేవి,సూర్యల క్ష్మి,గృ హలక్ష్మి వర్కర్లు హెల్పర్లు చెల్లమ్మ, రత్న కుమారి, రూపారాణి,యోహాను కుమారి, సీత తదితరులు పాల్గొన్నారు.

## పలు నేరాల్లో ఇరుక్కుంటున్న విద్యార్థులు



నగరం, మేజర్‌న్యూస్ : అసాంఘిక కార్యక్రమాల్లో నేడు విద్యార్థులు భాగస్వాములై పలు నేరాల్లో ఇరుక్కుని వారి బంగారు జీవితాలను నాశనం చేసికొంటున్నారని పలువురు వక్తలు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాలలో నగరం పోలీసు, కళా శాల ఎన్ఎస్ఎస్, రాజనీతిశాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో జాతీయ న్యాయ సేవ అథారిటీ, జాతీయ మహిళా కమిషన్ ఆదేశాల మేరకు కళాశాల విద్యార్థులకు న్యాయ వ్యవస్థపై అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు. సమావేశానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా రేపల్లె అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జిలు బి. రూపశ్రీ, ఎల్. జగదీష్‌కుమార్‌లు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు న్యాయ వ్యవస్థ పట్ల, చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. లైంగిక నేరాల నుంచి చిన్నారులకు రక్షణ కల్పించే ఏకైక పోక్సో చట్టమన్నారు. ఆడ పిల్లలపై జరుగుతున్న అకృత్యాలను అడ్డుకునేందుకు ఈ పోక్సో చట్టాన్ని రూపొందించి, వారికి రక్షణ కల్పిస్తారన్నారు. వికృత చేష్టలతో ఆడ పిల్లల జీవితాలను, హక్కులను హరించే వారిపట్ల పోక్సో చట్టం ద్వారా కఠినంగా శిక్షలు వేస్తుందని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో స్థానిక పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ డి. రామకృష్ణ, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు, పోలీసులు, మహిళా పోలీసులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నో యాక్సిడెంట్ డే ను సమర్థవంతంగా నిర్వహిస్తున్న బాపట్ల పోలీస్



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు నో యాక్సిడెంట్ డే ను సమర్థవంతంగా నిర్వహిస్తున్న జిల్లా పోలీస్ అధికారులు. మైనర్లు వాహనం నడుపుతూ రోడ్డు ప్రమాదానికి గురి అయితే వాహన యజమాని పై కూడా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటాము అని తెలియజేశారు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జనవరి 20న శనివారం జిల్లా పోలీస్ అధికారులు నో యాక్సిడెంట్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన కూడళ్లు, బ్లాక్ స్పాట్స్, యాక్సిడెంట్ ప్రోన్ ఏరియాల వద్ద పోలీస్ అధికారులు, సిబ్బంది రోడ్డు భద్రతా, ట్రాఫిక్ నియమాలపై, హెల్మెట్, సీటు బెల్టు ధరించక పోవటం, అతివేగం, ట్రిపుల్ రైడింగ్, డ్రంక్ అండ్ డ్రైవింగ్, మైనర్ లు వాహనాలు నడపడం వలన కలిగే ప్రమాదాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మైనర్లు వాహనాలు నడపడం వలన ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, కనీస పరిపక్వత వయస్సు లేని మైనర్ ల చేతికి కొందరు తల్లిదండ్రులు వాహనాలు ఇస్తున్నారని, మైనర్ లకు రోడ్డు భద్రత నియమాల పై సరైన అవగాహన లేకుండా, వాహనాలను వేగంగా నడుపుతూ ప్రమాదానికి గురి అవుతున్నారన్నారు. వాహనాలను నడుపుతూ మైనర్లు పట్టుబడితే వాహన యజమాని పై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఒకవేళ మైనర్ నడుపుతున్న వాహనం ఏదైనా ప్రమాదానికి గురై ఎదుటి వ్యక్తికి అపాయం జరిగితే వాహన యజమాని కూడా ముద్దాయి అవుతారని తెలిపారు.వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని, అతి వేగం, మద్యం మత్తులో వాహనాలు నడపరాదని, వాహనాలు నడిపేటప్పుడు మీ భద్రత, మీ కుటుంబ క్షేమం దృష్టిలో ఉంచుకొని సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ఎస్పీ ప్రజలకు సూచించారు.

## 2వ రోజు కొనసాగిన కులగణన సర్వే



గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వేలో భాగంగా ప్రకాశం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గిద్దలూరు నగర పంచాయతీ కమిషనర్ వై.రామకృష్ణయ్య ఆధ్వర్యంలో గిద్దలూరు నగర పంచాయతీలో కులగణన సర్వే 13వ వార్డ్‌లో ప్రారంభించారు. సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు సంయుక్తంగా ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహిస్తున్నారు. కులగణన సర్వేలో ఎటువంటి లోపాలు లేకుండా సక్రమంగా నిర్వహించాలని ప్రజల సామాజిక, ఆర్థిక స్థితిగతులపై సమగ్ర వివరాలు సేకరించాలన్నారు. ఈనెల 19వ తేది నుండి 28వ తేదీ వరకు 10 రోజుల పాటు సర్వే జరుగుతుంది. స్థానికంగా అందుబాటులో లేని ప్రజలు వారి వివరాలను 29వ తేదీ నుండి ఫిబ్రవరి 2వ తేదీ వరకు ఐదు రోజుల పాటు తమ పరిధిలోని సచివాలయంలో నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్బన్ కాలనీ సచివాలయ అడ్మిన్ ఉమా మహేశ్వర రెడ్డి, వాలంటీర్ మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జనార్ధన్ పుట్టినరోజు వేడుకలు



దొనకొండ, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ పుట్టినరోజు వేడుకలు శనివారం మండల యువ నాయకులు వీరపనేని వెంకన్న చౌదరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేసే వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని సీనియర్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పదవులు ఊడిపోయాకనే బిసీలు గుర్తుకు వస్తారా...?

**మీడియాతో ఏపి బిసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేసన శంకరరావు**



ఒంగోలు, మేజర్న్యూస్: పదవులు ఊడిపోయాకనే బిసీలు గుర్తుకు వస్తారా అంటూ ఏపి బిసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేసన శంకరరావు మండిపడ్డారు. ప్రస్తుత రాజకీయ పార్టీల్లో పదువులు ఊడిపోయి తర్వాత బి.సి. అస్తిత్వం గుర్తుకు రావడం, అప్పుడే బి.సి.లకు అన్యాయం జరిగిందంటూ వాపోవడం పచ్చి అవకాశవాదం తప్ప మరేమీ లేదని ధ్వజమెత్తారు. శనివారం ఒంగోలులోని బిసీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు బలగాని ఆంజనేయులు అధ్యక్షతన మీడియా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శంకరరావు మాట్లాడుతూ ఆధిపత్య కులాల పార్టీలు విదిల్చిన అధికార పదవులు అనుభవిస్తూన్నంత కాలమూ, ఆ బి.సి. నాయకులు బి.సి.ల బాధల్ని గుర్తించి గానీ, వారి సామాజిక, ఆర్థిక సమస్యల్ని గురించి గానీ ఏ మాత్రమూ పట్టించుకోకుండా, పార్టీల అధినాయకుల మెప్పు కోసమే వెంపర్లాడుతుంటారు. ఎన్నికల్లో పోటీ చెయ్యటానికై సీటు కొనుక్కోవడానికైతే కోట్ల రూపాయలు గుమ్మరించే బి.సి. నాయకులు, బి.సి. ఉద్యమాభివృద్ధి కోసం ఒక్క రూపాయి కూడా అందించరు. పైగా ఆధిపత్య కులాలు దౌర్జన్యాలు, అత్యాచారాలు, బి.సి.ల పైన చేసిన సందర్భాల్లో బి.సిలు న్యాయం కోసం, ఆత్మగౌరవం కోసం పోరాడకుండా అడ్డుపడటంలో ముందుంటారు. అబద్దాలు ప్రచారం చెయ్యటానికీ, ఉద్యమాన్ని నీరు కార్చటానికీ, తద్వారా తమ రాజకీయ యజమాని మెప్పు పొందడానికి ఆరాట పడుతుంటారు. చట్ట సభల్లో ప్రతినిధులుగా ఉన్న కాలంలో బి.సి.ల న్యాయమైన డిమాండ్లను గురించి నోరుమెదపరు. చట్ట సభల్లో బి.సిలకు రిజర్వేషన్లు, బి.సి. కులాల జనగణన, మహిళా రిజర్వేషన్ చట్టంలో బి.సి. మహిళలకు జనాభా దామాషా ప్రకారం కోటాలో కోటా, సాంఘిక వెనుకబాటులేని ఆధిపత్య కులాలను బి.సి. జాబితాలో చేర్చుతున్న సందర్భాల్లో వ్యతిరేకించడం 10శాతం రిజర్వేషన్లు ఆధిపత్య కులాలకు కల్పిస్తూ పార్లమెంటులో చట్టం చేస్తున్నప్పుడు వ్యతిరేకించడం వంటి కీలకమైన 80 శాతం చర్చ సందర్భంలో నిజమైన బి.సి. వాణి వినిపించటం - ఇత్యాది అంశాలు చర్చకు వచ్చినప్పుడు నిజమైన బి.సి.వాణి వినిపించడం వంటివి బి.సి. నాయకులు చేయరని మండిపడ్డారు. జనాభాలో 50 శాతంగా గల బి.సి.లనూ, సోదర దళిత, ఆదివాసీ, మైనారిటీ ప్రజలను నమ్ముకుంటే, బి.సి. నాయకులకు ఆత్మగౌరవం, బి.సి.లకు రాజ్యాధికారం, సామాజిక న్యాయం లభిస్తాయి. లేని యెడల ఆ బి.సి. నాయకులకు పదవులు ఊడిపోవడం, కొత్త పదవులు రాకపోవడమే గాక, చరిత్ర హీనులుగా కూడా మిగిలిపోతారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిండెంట్ షేక్ అజీజ్, అధికార ప్రతినిధి దేవరంపాటి శ్రీదేవి, జిల్లా మహిళా అధ్యక్షురాలు కెవి శేషమ్మ, నగర ప్రధాన కార్యదర్శి దర్శి పోతులూరి శివబ్రహ్మాచారి, వి. గోవింద్, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి చిరునామాగా రేపల్లెను మార్చాం:మోపిదేవి



రేపల్లె మేజర్న్యూస్:రేపల్లె పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపి దశాబ్దాల కాలం నాటి సమస్యలను పరిష్కరించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు శనివారం పట్టణంలో నూతనంగా నిర్మించిన రహదారిలో మధ్యస్థ విద్యుత్ దీపాలంకరణలను ఆయన ప్రారంభించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు గతంలో పట్టణ అభివృద్ధి ఏ విధంగా ఉందో ప్రస్తుతం ఏ విధంగా ఉందో గుర్తించాలని కోరారు నియోజకవర్గాన్ని వందల కోట్లు హెచ్చించి అభివృద్ధి చేసిన ఘనత వైసిపి ప్రభుత్వం దేనని ఇది జగమెరగిన సత్యం అన్నారు. నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ ఈవూరి గణేష్ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా రేపల్లె నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారని ఎన్నికల సమయంలో ప్రతి ఒక్కరు అభివృద్ధిని చూసి ఓటేయాలని కులాలు మతాలు కూడు పెట్టమన్న సంగతి గుర్తించాలని ఆయన కోరారు. బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ దేవినేని మల్లికార్జునరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమమే తన ధ్యేయంగా నిరంతరం శ్రమిస్తున్నారని అందులో భాగంగానే సామాజిక న్యాయం పేరుతో విజయవాడ నడిబొడ్డున అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం ఎంతగానో గర్వించదగిన విషయమని రానున్న ఎన్నికలలో రాష్ట్ర అభివృద్ధి ప్రజల సంక్షేమాన్ని గుర్తించి ప్రతి ఒక్కరు జగనన్నకు రేపల్లె నియోజకవర్గం వైఎస్ఆర్ పార్టీ అభ్యర్థికి విజయానికి కృషి చేయాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కట్టమంగ, వైస్ చైర్మన్లు తూనుగుంట్ల కాశీ విశ్వనాథ్ గుప్తా, గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్, వైఎస్ఆర్ పార్టీ పట్టణ అధ్యక్షులు గడ్డం రాధాకృష్ణ మూర్తి మున్సిపల్ కమిషనర్ విజయ సారథి కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కార్యకర్తల నిరసన ర్యాలీ

సి.ఎస్.పురం, మేజర్న్యూస్: తమ డిమాండ్ల సాధనకోసం గత 40రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు సహాయకులు శనివారం మండల కేంద్రమైన సి.ఎస్.పురంలో సీఐటియు అధ్వర్యంలో స్థానిక మండల కార్యాలయంల నుండి నినాదాలు చేస్తూ నిరసన ర్యాలీ ప్రధాన రహదారి గుండా స్థానిక బస్టాండ్ కూడలి వరకు నిర్వహించి అనంతరం మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నలభై రోజులుగా నిద్రఆహారం మానుకుని కనీసవేతనం పెంచాలని అదేవిధంగా గ్రాడ్యుటీ కల్పించాలని తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ సమ్మెచేస్తున్నా రాష్ట్రప్రభుత్వానికి ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పట్టించుకోకుండా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా బెదిరింపు దోరణికి పాల్పడుతూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఇది మంచిపద్ధతి కాదని ప్రభుత్వం మొద్దునిద్ర మూర్ఖపు పట్టుదలను విడనాడి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని లేనిపక్షంలో ఆందోళన మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు తిరుపతిరెడ్డి, లక్ష్మయ్య, యేసురత్నం, అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు పాల్గొన్నారు.

**గిద్దలూరులో...**

అంగన్వాడీల డిమాండ్ నెరవేర్చాలని చేస్తున్న నిర్వర్తిక సమ్మె 40వ రోజు కొనసాగింది. రాష్ట్రవ్యాప్తంగా శనివారం రాస్తారోకోకు అంగన్వాడీ యూనియన్ సిఐటియు పిలుపునివ్వగా ఈ పిలుపులో భాగంగా గిద్దలూరు తాసిల్దార్ కార్యాలయం ఎదురుగా జాతీయ రహదారిపై అంగన్వాడీలు రాస్తారో ఒక చేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి.ఆవులయ్య అంగన్వాడి యూనియన్ నాయకురాలు డి.స్వర్ణ మాట్లాడుతూ అంగన్వాడీల సమస్య పరిష్కారం చేయాలని లేకపోతే ఉద్యమాన్ని ఇంకా ఉధృతం చేస్తామని అన్నారు. ఈ రాస్తారోకోలో అంగన్వాడీలకు మద్దతుగా ముఠా కార్మికులు మధ్యాహ్నం భోజనం కార్మికులు స్కూల్లో పనిచేసే వర్కర్స్ సిఐటియు నాయకులు బి.నరసింహులు, డి.థామస్, వివిధసంఘాల నాయకులు లక్ష్మీదేవి, నాగలక్ష్మి, పి.శ్రీనివాసులు. అంగన్వాడి యూనియన్ నాయకులు రవణమ్మ, విజయలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

# రీజనల్ డైరెక్టర్ డాక్టర్ శోభారాణి సేవలు అమోఘం

**రాష్ట్ర ప్రభుత్వ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ అభినందనలు**

ఒంగోలు, మేజర్న్యూస్ : రీజనల్ డైరెక్టర్ డాక్టర్ జి. శోభారాణి సేవలు అమోఘమని రాష్ట్ర ప్రభుత్వ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ అభినందనలు తెలియజేశారు. శనివారం గుంటూరు రీజనల్ డైరెక్టర్ కార్యాలయంలో రీజనల్ డైరెక్టర్ని కలసి అభినందించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వినుకొండ రాజారావు ఆమె సేవలను కొనియాడారు. ఉద్యోగులతో స్నేహపూర్వక వాతావరణం కలిగి, మూడవ జోన్లో అన్ని కేడర్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో ప్రత్యేకతను చూపిస్తూ, నిజాయితీగా పనిచేస్తూ ఉద్యోగులందరికీ అందుబాటులో ఉంటూ మూడవ జోన్ రీజినల్ డైరెక్టర్ జి. శోభారాణి గతంలో ఉన్న అధికారులకు భిన్నంగానూ తనదైనశైలిలో ఉద్యోగులకు అనుకూలంగానూ తీసుకున్నటువంటి నిర్ణయాలు అమోఘమని అన్నారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు కూరపాటి సత్యం రాజ్, బడుగు శివాజీ, ప్రశాంతి, కరుణకుమార్, సుజాత, చంద్రశేఖర్, హరికృష్ణ, తిరుపతిరావు, శివచంద్ర, గోపి తదితరులు పాల్గొన్నారు.



# పొదుపు మహిళల సొమ్ము లూటీ

**మొదటి పేజీ తరువాయి** వీవో కోట అనిత, ఆమె కుమారులు కోట వంశీకృష్ణ, నితిన్లు గ్రామం నుంచి పరారయ్యారు. మరోసారి శుక్రవారం సీసీ విచారణకు రావడంతో గ్రామస్థులు సీసీని నిలేశారు. అధికారుల ప్రోత్సాహంతోనే ఇదంతా జరిగిందని, ఆరోపించారు. కోట అనిత పారిపోవడానికి కూడా అధికారులు సహకరించారన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు సీసీని నిలేశారు. వైకేపీ వీడి వసుంధరకు సైతం ఫోన్ చేశారు. అయితే ఆమె సక్రమంగా స్పందించలేదని వాపోయారు. గ్రామస్థులు అనంతరం మూకుమ్మడిగా నాగులుప్పలపాడు పోలీసు స్టేషనుకు చేరుకొని ఫిర్యాదు చేశారు. నిందితులు కోట అనిత, వంశీకృష్ణ, నితిన్తోపాటు అధికారుల పాత్రపై కూడా విచారించాల్సిందిగా కోరారు. పలువురు గ్రామస్థులు అధికారుల ప్రోద్భలంతోనే అవినీతి జరిగిందని ఆరోపించారు. అయితే దీనిపై సమగ్ర విచారిస్తామని ఎస్సై ఉయ్యాల హరిబాబు తెలిపారు. బాధితులైన గ్రామ పొదుపు మహిళల నుంచి పోలీసులు ఫిర్యాదు స్వీకరించారు.

**అనుమానంతోనే విచారించాం: ఏపీఎం రవికుమార్**

ఈ అవినీతిలో అధికారుల పాత్ర ఉందనేది అవాస్తవం. అయితే వీవో తీరుపై అనుమానం ఉండడంతో గ్రామంలో క్షేత్రస్థాయిలో విచారించాం. దీంతో ఈ అవినీతి వెలుగుచూసింది. మా వైపు నుంచి మొత్తం అవినీతి ఎంత జరిగింది వెలికి తీస్తాం. శాఖాపరంగా తగు చర్యలు తీసుకుంటాం అని తెలిపారు.

# యాదవుల మధ్య చిచ్చు పెట్టడం వైసిపీ మానుకోవాలి

**యదవ జేఏసీ జిల్లా అధ్యక్షుడు చిరుమామిళ్ల గోపీకృష్ణ యాదవ్**



ఒంగోలు, మేజర్న్యూస్: కనిగిరిలో ఒక యాదవ్ ని తీసేసి ఇంకొక యాదవ్ను పెట్టడం ద్వారా యాదవుల మధ్య చిచ్చు పెట్టడమేనని, దానివల్ల యాదవులు వర్గాలుగా విడిపోయి యాదవులు ఓటమి చెందటమే వైసీపీ వ్యూహం గా కనపడుతుందని ప్రకాశం జిల్లా యదవ జేఏసీ అధ్యక్షుడు చిరుమామిళ్ల గోపీకృష్ణ యాదవ్ ఆరోపించారు. మీకు యాదవుల మీద అంత ప్రేమ ఉంటే ప్రకాశం జిల్లాలో మా జనాభా దామాషా ప్రకారం యాదవులకు మూడు సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రతి రాజకీయ పార్టీకి యాదవులని కేవలం ఓటు బ్యాంక్గా వాడుకోవడం అలవాటు అయుందని, ఈసారి యాదవులకు ఎక్కువ సీట్లు కేటాయించిన పార్టీకే యాదవులు సపోర్ట్ చేస్తారని అన్నారు. 2024 ఎన్నికల్లో ప్రతి రాజకీయ పార్టీ యాదవులకు మూడు సీట్లు కేటాయించి యదవులపట్ల తమ అభిమానాన్ని నిరూపించుకోవాలని అంతేకాని ఏదో ఒక సీట్ కేటాయించి, అక్కడమీరే వర్గాలను తయారు చేసే చిల్లర రాజకీయాలను అన్ని పార్టీలు మానుకోవాలని హెచ్చరించారు.

# 40వ రోజుకు చేరిన అంగన్వాడీల సమ్మె



ఒంగోలు, మేజర్న్యూస్: అంగన్వాడీల సమ్మె 40వ రోజు జరిగింది. ఈ సమ్మెకు దీక్షలను మద్దిపాడు ప్రాజెక్టు వారు కూర్చున్నారు. సమగ్ర శిక్ష అభియాన్ జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణి దీక్షలను, జేఏసీ ఉపాధ్యక్షుడు మహేష్ ప్రారంభించారు. కళ్యాణి సమ్మెను ఉద్దేశించి మాట్లాడుతూ అంగన్వాడీల పట్ల మొండి వైఖరిగా ఉందని 40రోజులుగా 1,10,000 మంది మహిళలు సమ్మె చేస్తా ఉంటే ప్రభుత్వం టెర్మినేషన్ అని బెదిరిస్తా ఉందని, ఈ టెర్మినేషన్ ఆర్డర్ భయపడాల్సిన అవసరం లేదన్నారు. అంగన్వాడీల సమ్మెకు రజకవృత్తిదారుల సంఘం మద్దతు తెలిపారు. అనంతరం జేఏసీ ఉపాధ్యక్షులు మహేష్ మాట్లాడుతూ అంగన్వాడి అక్కచెల్లెమ్మ అందరూ పోరాటాలకు ఆదర్శంగా నిలిచారు.


## బాపట్ల పురపాలక సంఘం

### స్వల్ప వ్యవధి ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. 34/2023/ఇ1 తేది : 20-01-2024

బాపట్ల పురపాలక సంఘమునకు సంబంధించిన అభివృద్ధి పనులను చేయుటకుగాను ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు విధానము ద్వారా అర్హతగల రిజిష్టరు కాంట్రాక్టరు దారుల నుండి టెండర్లు కోరబడుచున్నవి. ఇతర వివరములకు www.tender.apeprocurement.gov.in (procurementplace) వద్ద చూడగలరు మరియు ఇతర వివరముల కొరకు కార్యాలయము పనిచేయు వేళలలో సంబంధిత విభాగము నందు అడిగి తెలుసుకొనగలరు.

పనుల సంఖ్య : 8

అంచనా విలువ :- రూ.॥ 42,03,856/-

1) టెండరు బిడ్‌లు ప్రారంభపు తేది - 20-01-2024 సాయంత్రం 4.00 గం॥లకు
2) టెండరు బిడ్‌లు వేయుటకు ఆఖరు తేది - 29-01-2024 ఉదయం 10.00 గం॥లకు
3) టెండరు బిడ్‌లు స్వీకరించు చివరి తేది - 29-01-2024 ఉదయం 11.00 గం॥లకు

కమీషను
బాపట్ల పురపాలక సంఘం

# నిజమైన వైసీపీ కార్యకర్త ఆఫీసుకు రాలేకపోతున్నారు



పామూరు, మేజర్‌న్యూస్: పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన వైసీపీ కార్యకర్తలు వైసిపి కార్యాలయానికి రాలేకపోతున్నారని వైకాపా నాయకులు కల్లూరి రామిరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని ఆయన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం మాత్రమే ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ ఉంటున్నారన్నారు. ప్రజల బాగోగులు పట్టించుకున్న పరిస్థితి లేదన్నారు. రాబోయే ఎన్నికల్లో కనిగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా బుర్రా మధుసూదన్ యాదవ్‌కు సీటు ఇస్తే ఓడిపోవడం ఖా యమని సర్వేలు చెప్పడంతో సీఎం సీటు తప్పించి దద్దాల నారాయణ యా దవ్‌కు కల్పించడం జరిగిందన్నారు. ఎమ్మెల్యేకు సీటు ఇవ్వకపోవడంతో రాజీనామా చేస్తున్నామని చెప్పారంటే వారి స్వార్థం ఏ స్థాయిలో ఉందో అర్థమ వుతుంది అన్నారు. ధైర్యం ఉంటే రాజీనామా చేసినట్లు ప్రకటించిన వారు రాజీనామా చేయాలన్నారు. చదువుకున్న వ్యక్తి దద్దాల నారాయణ గెలుపుకు ప్రతి కార్యకర్త సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు గట్లా విజయభాస్కర్ రెడ్డి, అంబటి కొం డారెడ్డి, గంగిరెడ్డి వెంకటరెడ్డి, చల్లా సుబ్బారావు, మందిరెడ్డి రామసుబ్బారెడ్డి, అంచురి సత్యం రెడ్డి, అనంతరెడ్డి, పుట్లూరి రమణారెడ్డి, కేతు రమేష్ రెడ్డి, కోటపాటి రవి కిరణ్ రెడ్డి, రవీంద్రారెడ్డి, చిరంజీవి, బైరెడ్డి శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు ప్రదానం



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని బొద్దుకూరపాడు గ్రామంలో రాజారెడ్డి యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వ హించారు. ఈ టోర్నమెంట్‌లో 22 టీములు పాల్గొన్నారు. గెలిచిన టీములు టీం రాజారెడ్డి లెవెల్స్ ఈ టీంకి స్పాన్సర్‌గా మొదటి బహుమతి రూ.15వేలు పులి ప్రసాద్ రెడ్డి ఉపసర్పంచ్, వెలుగువారి పాలెం టీం రెండో బహుమతి పదివేల రూపాయలు, గంగవరపు శివారెడ్డి ఫీల్డ్ అసిస్టెంట్, మూడో బహుమతి, అయ్యప్ప రాజుపాలెం టీం రూ.5వేలు మూడో బహుమతి భోగసముద్రం గోపాల్ రెడ్డి, మాజీ ఎంపిటిసి బహుమతులు అందజేశారు. మ్యాన్ ఆఫ్ ద సిరీస్ పులి శ్రీనివాసులు రెడ్డి, సొసైటీ సెక్రటరీ, మ్యాన్ ఆఫ్ ది కెప్టెన్ రోసిరెడ్డి, పులి ప్రభాకర్ రెడ్డి, అందరి గ్రామస్తుల సహకారంతో నిర్వహించారు.

## అంగన్‌వాడీల వేతనాలు పెంచాలని ప్రజా సంఘాల రాస్తారోకో



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: అంగన్వాడి కార్మికుల వేతనాలను పెంచాలని వారి డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గత 40 రోజులుగా చేస్తున్న అంగన్వాడీల సమ్మెకు మద్దతుగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్టానిక బస్టాండ్ సెంటర్లో శనివారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నెరుసుల వెంకటేశ్వర్లు సీఐటీయూ జిల్లా కార్యదర్శి బంకా సుబ్బారావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు అబ్బూరి వెంకటేశ్వర్లు, అన్నం వెంకట సుబ్బారావు, సిఐటియు మండల కార్యదర్శి షేక్ మస్తాన్, నాయకులు తుళ్లూరి సుబ్బారావు, కృష్ణారెడ్డి, అన్నవరపు శేషారావు, ఈదర సుబ్బారావు, టి.రాము, ఎం.శ్రీనివా సరావు పాల్గొన్నారు.

## అయోధ్యలో శ్రీరాములవారి ప్రాణ ప్రతిష్ట మహోత్సవం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలో అయోధ్య రామ మందిరం ది.22.01.24 న శ్రీరాములవారి ప్రాణ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా భావపురి పురవీధులలో శనివారం శ్రీరామ జయ రామ జయ జయ రామ అను నామ సంకీర్తనతో అక్షింతలు, శ్రీరామ రక్ష సర్వ జగద్రక్ష అను స్టిక్కర్లను అందరికీ పంచుతూ జై శ్రీరామ్ అను నినాదాలతో పురవీధులలో తిరగడం జరిగినది. ఈ కార్యక్రమంలో భావపురి పురోహితుల సంఘం గూడా బట్టు, శ్రీకాంత్, మోహన్, బాబు నాగేంద్ర,సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## క్యాన్సర్‌తో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థిక సాయం



పామూరు, మేజర్‌న్యూస్: క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న పట్టణానికి చెందిన ఉప్పలపాటి పూర్ణచంద్ర రావుకు సూర్యచంద్ర సేవా సంస్థ అధ్యక్షులు డీవి మనో హర్ ఆర్థిక సహకారం అందజేశారు. శనివారం పట్టణం లోని పద్మావతి గెస్ట్ హౌస్ లో క్యాన్సర్ వ్యాధితో బాధపడుతు అనాదిగా ఉన్న ఆయనకు రోజువారి అవసరాల నిమిత్తం రెండు వేల రూపాయలను అందజేశారు.

## మార్టూరు రోటరీ క్లబ్‌ను సందర్శించిన డిస్టిక్ గవర్నర్ బి.శంకర్ రెడ్డి



మార్టూరు, మేజర్‌న్యూస్: మార్టూరు రోటరీ క్లబ్ ఆఫ్ డిస్టిక్ గవర్నర్ 3150 బి శంకర్ రెడ్డి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక ఎఫర్ట్ కార్యాలయంలో రోటేరియన్స్ మరియు గ్రామ యువతీ యువకులు రక్తదానం చేశారు. ఈ మేరకు ప్రభుత్వ హాస్పిటల్ సిబ్బంది షారుక్, జోసఫ్ 9 యూనిట్స్ రక్తాన్ని సేకరించారు. రక్తదానం చేసినవారికి ఫ్రూట్స్, మ్యాంగో జ్యూస్ అందించారు. రక్తదానం చేయడం హర్షించదగ్గ విషయమని డిస్టిక్ గవర్నర్ 3150 బి.శంకర్ రెడ్డి అన్నారు. రక్తం యాంత్రికంగా తయారు చేసేది కాదు అని ప్రజలు స్వచ్ఛందంగా రక్తదానం చేయడం ద్వారా కొంతమంది ప్రాణాలు కాపాడు వచ్చని అన్నారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరు రక్తదానం చేయవచ్చని శరీరమే రక్తాన్ని వృద్ధి చేసుకోవడం మనకు దేవుడిచ్చిన వరమని అన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు తాళ్లూరి సాంబశివరావు, సెక్రటరీ మద్దుమాల కోటేశ్వరరావు, అసిస్టెంట్ గవర్నర్ ఇంటూరి ఆంజనేయులు, కోశాధికారి చెరుకూరి నాగేశ్వర రావు, జాష్టి మోహనరావు, వేలూరి కృష్ణమూర్తి, ఎం.ఈశ్వర్ ప్రసాద్, కే.రవిబాబు, చెన్నుపాటి బసవరాములు, షేక్ ఖాజాహుస్సేన్, కొర్రపాటి కాజారావు, శానంపూడి లక్ష్మయ్య, మండవ వెంకట కృష్ణ పుచ్చకాయల సుబ్బరామయ్య, గాలి గంగాధరరావు, సుబ్రహ్మణ్యం మాదాల సాంబశివరావు, మోటుపల్లి అంకయ్య, ఇన్నర్ వీల్ సభ్యులు పాల్గొన్నారు.

## కుల గణన సర్వే పరిశీలన



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని 21 గ్రామపంచాయతీలో సచివాలయాల పరిధిలో జరుగుతున్నటువంటి కుల గణన సర్వేను ఎంపీడీవో తాతపూడి సుకుమార్ శనివారం పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక వర్గాల వారీగా కులగణన చేసి సంక్షేమ పథకాల అమలు చేసేందుకు ప్రభుత్వం కుల గణన సర్వే సర్వే ప్రారంభించిందని ఈ అవకాశాన్ని అందరు వినియోగించుకోవాలని ప్రజ లందరూ సిబ్బందికి సహకరించాలని తెలిపారు. మండలంలోని పందువ నాగులవరం, పీ రాళ్లపల్లి, ఇమ్మడి చెరువు, రామ గోపాల పురం, గుడిపా టిపల్లి తదితర గ్రామాల్లో సర్వేను పరిశీ లించారు సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వాలంటీర్స్, గ్రామస్తులు తదిత రులు పాల్గొన్నారు.

## రాళ్లపల్లి సచివాలయ పరిధిలో వికసిత్ భారత సంకల్ప యాత్ర



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని రాళ్లపల్లి సచివాలయ పరిధిలోని రాళ్లపల్లి, వెదుళ్ళ చెరువు పంచాయతీల్లో ఎంపీడీవో సుకుమార్ పర్యవేక్షణలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అందజేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించడం జరిగింది. సంక్షేమ పథకాల గురించి డిజిటల్ స్క్రీన్ ద్వారా ప్రజలకు వివరించడం జరిగింది అనంతరం ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను వివిధ శాఖల అధికారులు ప్రజలకు వివరించడం జరిగింది. అనంతరం పొలాలకు రైతులు మందు ఎలా స్ప్రే చేయాలో డ్రోన్ ద్వారా డెమో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల క్యాలెండర్స్‌ని వ్యవసాయ శాఖ అధికారి రంగారావు, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వాలంటీర్స్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాలకు దూరంగా ఉంటా

◆స్వచ్ఛంద సేవా సంస్థ సేవా కార్యక్రమాలు ఉధృతం చేస్తా

◆మీడియా సమావేశంలో మాజీ సర్పంచ్ డివి మనోహర్



పామూరు, మేజర్‌న్యూస్: రాజకీయాలకు దూరంగా ఉండి సూర్య చంద్ర సేవా సంస్థ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను ఉధృతం చేస్తానని మాజీ సర్పంచ్ డివి మనోహర్ అన్నారు. శనివారం పట్టణంలోని పద్మావతి గెస్ట్ హౌస్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ రెండు రోజుల క్రితం వైసీపీకి తాను రాజీనామా చేశానన్నారు. ఇకనుంచి రాజకీయాలకు స్వస్తి పలికి స్వచ్ఛంద సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలు ఉధృతంగా కొనసాగించడం జరుగుతుందన్నారు.

## కామ్రేడ్ సయ్యద్ మహమ్మద్ కైఫ్ సేవలు మరువలేనివి



కనిగిరి, మేజర్‌న్యూస్: ఎర్రజెండా ముద్దుబిడ్డ కామ్రేడ్ సయ్యద్ మహమ్మద్ కైఫ్ సేవలు చిరస్మరణీయమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ ఉన్నారు. శనివారం సిపిఐ కార్యాలయం దర్శి చెంచయ్య భవన్లో జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ యాసిన్ కుమారుడు మహమ్మద్ కైఫ్ ప్రథమ వర్ధంతి సభ జరిగింది. ఈ సందర్భంగా ఎంఎల్ నారాయణ, జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు వై రవీంద్రబాబు, సయ్యద్ మౌలాలి మాట్లాడుతూ కామ్రేడ్ సయ్యద్ హనీఫ్ మనవడిగా సయ్యద్ యాసిన్ కుమారుడిగా కమ్యూనిస్టు పార్టీ వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న మహమ్మద్ కైఫ్ చిన్న వయసులోనే కమ్యూనిస్టు పార్టీ భావాలను ఆశయాలను ఆలంబనగా చేసుకొని అఖిలభారత విద్యార్థి సంఘం నాయకుడిగా కమ్యూనిస్టు పార్టీలో వివిధ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం అభినందనీయమన్నారు. మహమ్మద్ కైఫ్ ఇచ్చిన ఆలోచనతోనే పామూరు బస్టాండ్ లోని గుజ్జుల యలమందారెడ్డి, సరళా దేవి విగ్రహాలకు సుందరీకరణ పనులు చేపట్టామన్నారు. విద్యార్థి దశలోనే ఎర్రజెండాను చేతబట్టి ప్రజా ఉద్యమంలో నడిచిన కైఫ్ కి ఆదర్శంగా తీసుకొని నేటి యువత ప్రజా ఉద్యమాల వైపు దృష్టి సారించాలన్నారు. చిన వయసులోనే మహమ్మద్ కైఫ్ మృతి చెందటం బాధాకరమని అన్నారు. ఈ క్రమంలో కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్, ఏపీ వాసవి సత్ర సముదాయ అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు ,ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వై లక్ష్మారెడ్డి, సిపిఐ నాయకులు పోతుల ప్రభాకర్ ,ఎస్కేవై పెద్ద మస్తాన్, జిపి రామారావు, ఏఐటియుసి కనిగిరి నియోజకవర్గం అధ్యక్షుడు గుజ్జుల బాలిరెడ్డి కైఫ్ తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. సయ్యద్ యాసిన్, ఖాలక్ ధావన్, నాయబ్ రసూల్, తాజుద్దీన్, షాహిద్, ఏఎంసి చైర్మన్ చింతకుంట్ల సాల్మన్ రాజు, డైరెక్టర్ బొట్టు శీను,ఏపీ మహిళా సమైక్య నాయకులు జిపి గాయత్రి,మానవతా సేవా సంస్థ కార్యదర్శి పసుపులేటి అరుణాకర్, పచ్చవ చంద్రశేఖర్, వాగిచర్ల వెంకటేశ్వర్లు,పీర్ల మస్తాన్వలి, ఇన్సాఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ సలార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పవన్ కళ్యాణ్ , ఏఐవైఎఫ్ నాయకులు పుట్టా సుబ్బారావు, ప్రొఫెసర్ కెవి ఎన్ రాజు ,మహమ్మద్ కైఫ్ చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమంతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వాసవి ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే వృద్ధుల ఆశ్రమంలో వృద్ధులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేయడంతో పాటు మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది చింతకుంట్ల కిషోర్, సిపిఐ శాఖ నాయకులు, ఎఐటియుసి, ఏఐఎస్ఎఫ్, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్, ప్రజాసంఘాల నాయకులు ఖాసింవలి, అంబ్రుల్లా, షరీఫ్, మీరావలి, ఇస్రాఫ్ ,ఇస్లాం, కిరణ్, అశోక్, ఖాదర్ బాషా , సునీత ఇతర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి అంచనాలు తయారు చేయండి



మార్టూరు, మేజర్‌న్యూస్: ప్రభుత్వం విడుదల చేసిన నిబంధనల ప్రకారం గ్రామాభివృద్ధికి సర్పంచ్, సెక్రటరీ, వార్డు సభ్యులతో కలసి గ్రామాభివృద్ధికి అంచనాలు తయారు చేసుకోవాలి అని మార్టూరు మండల పంచాయతీ విస్తరణ అధికారి సుబ్బారావు అన్నారు. శనివారం మండలభివృద్ధి కార్యాలయంలో సర్పంచ్, సెక్రెటరీ, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి గ్రామంలో సహజ వనరుల కమిటీ, మానవ వనరుల కమిటీ, ఉపాధి స్వయం సహాయక కమిటీ, ఆర్థిక ప్రణాళిక కమిటీ, మౌలిక సదుపాయాల కమిటీలు ఏర్పాటు చేసుకొని గ్రామాభివృద్ధికి అంచనాలు తయారు చేసుకోవాలి అన్నారు. ప్రతి నెల పంచాయతీ సమావేశం, ప్రతి మూడు నెలలకు ఒకసారి గ్రామ సభ నిర్వహించి గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ప్రజల త్రాగునీటికి, రోడ్లు, పారిశుద్ధ్యం, విద్యుత్, ఆరోగ్య పరిస్థితికి మెరుగైన చర్యలు తీసుకోవాలని కోరారు. పంచాయతీ తీర్మానం లేకుండా ఎలాంటి అభివృద్ధి పనులు, నిధులు తీసుకోవటం చేయకూడదు అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## అక్రమంగా విక్రయిస్తున్న 16 మద్యం సీసాలు స్వాధీనం




టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని జయవరం గ్రామానికి చెందిన కొప్పోలు సతీష్ అక్రమంగా మద్యం విక్రయిస్తుండటంతో 16 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై ఖాదర్ బాషా తెలిపారు. సతీషను అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఖాదర్ బాషా తెలిపారు. టంగుటూరు మండలంలో బెల్టు దుకాణాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అక్రమంగా విక్రయిస్తున్న మద్యం విక్రయిదారులపై దాడులు నిర్వహించి అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్సై ఖాదర్ బాషా తెలిపారు.

## కుల గణాల సర్వే సందర్శన



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: కులగణాల సర్వేను మండల ప్రత్యేక అధికారి పి.విజయ్ కుమార్ శనివారం మండల పరిధిలోని వావిలేటిపాడు గ్రామంలో చేపడుతున్న కుల గణాల సర్వేను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు ఈ గ్రామంలో ఎన్ని ఇళ్లకు కులగణాల సర్వే పూర్తి ఎన్ని అయినాయి అని ఇంజనీరింగ్ అసిస్టెంట్ షేక్ షరీఫ్ అడిగి తెలుసుకు న్నారు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ అసిస్టెంట్ షరీఫ్ మాట్లాడుతూ నిన్నటి నుంచి ఈ గ్రామంలో కుల గణాల సర్వే ప్రారంభించి నట్లు అయితే సర్వర్ సక్రమంగా పనిచేయకపోవడంతో ఆలస్యం అవుతుందని అందుకు సాయంత్రం పూట ఈ సర్వే కార్యక్రమం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం వేగవంతం చేపట్టాలని ఇచ్చిన టార్గెట్‌ను పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి ఇంజనీరింగ్ అసిస్టెంట్‌కు పలు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. దీంతోపాటు పంచాయతీ కార్యదర్శి బ్రహ్మయ్య, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఘనంగా ఆసరా 4 వ విడత సంబరాలు



కర్లపాలెం,మేజర్‌న్యూస్: మండల కేంద్రం కర్లపాలెం పంచాయితీ లోని ఎం.వి.రాజుపాలెం హైస్కూలులో విజయం మహిళా గ్రామ సంఘం ఆధ్వర్యములో 4వ విడత వై.ఎస్.ఆర్ ఆసరా విడుదల సంబరాలు ఘనంగా నిర్వహించారు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా పంచాయతి సర్పంచ్ నక్కా లలితకుమారి మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలలో ఉన్న మహిళల ఆర్థిక ఇబ్బందులను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన 3,648 కిలో మీటర్ల సుదీర్ఘమైన పాదయాత్రలో కళ్ళారా చూసి, చలించి ఎన్నికల రోజు వరకూ 2019 నాటికి మన అక్క చెల్లెమ్మలకు ఉన్న పొదుపు సంఘాల బ్యాంకు ఋణాల మొత్తం సొమ్మును 4 దఫాలుగా నేరుగా మన సంఘం పొదుపు ఖాతా ద్వారా అందిస్తారని తెలియచేయడం జరుగుతుంద.న్నారు,దీనిని ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నవరత్నాలులో కూడా చేర్చడం జరిగినదన్నారు. ఈపథకంవల్ల మహిళా సాధికారత మరింత మెరుగుపడి, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలోని స్వయం సహాయక సంఘాల లోని పేద మహిళల యొక్క ఆర్థిక పురోగతికి దోహదపడుతుం దన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలను ఋణ విముక్తుల్ని చేసేందుకు రాష్ట్ర విభజన ,ఆర్థిక లోటు, కరోనా విపత్తుల ప్రభావము ఉన్నప్పటికీ అన్నమాటప్రకారము వైయస్.ఆర్ ఆసరా పథకానికి శ్రీకారం చుట్టినారని అందులో భాగం గా కర్లపాలెం మండలానికి 1079 సంఘాలకు ,10822సభ్యులకు 39.69 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగినదని , ఇప్పటివరకు 1079 సంఘాలకు 29.46 కోట్లు మూడు విడతలుగా విడుదల చేయటము జరిగినదని 4 వ విడతగా 23 జనవరి 9.81 కోట్లు విడుదలకు ప్రభుత్వము సిద్ధంచేసి మాటతప్పని నాయకునిగా మహిళా పక్షపాతి అనిపించుకున్నారని వివరించారు. ఈ కార్యక్రమం లో ఈ .ఓ.పి.ఆర్, ఆర్ .డి ఎ.ఎలేషాబాబు ,వైఎస్ఆర్ పార్టీ జిల్లా కార్యదర్శి మందపాటి పరమానందకుమార్, పేరాల వెంకట సురేష్ సెక్రెటరీ మోడి శ్రీనివాసరావు, వై.ఎస్.ఆర్ పార్టీ మండల కన్వీనర్ ఎల్లవుల ఏడుకొండలు ,ఎం.పి.టి.సి షేక్ ఆసిఫ్ అలీ వై.సి.పి నాయకులు నాగేశ్వరరెడ్డి ఎ.పి.ఎం శ్రీనివాసులు రెడ్డి సి.సి ఎస్ .పూర్ణచంద్ర రావు వి.ఓ.ఎ లు మార్తమ్మ నసీమా వీరమ్మ మహిళలు పాల్గొన్నారు .

# మార్కెట్ ధరకే కందులు కొనుగోలు



దొనకొండ, మేజర్‌న్యూస్: జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బహిరంగ మార్కెట్‌లో ఉన్న ధరకే కందులు కొనుగోలు చేస్తామని మండల వ్యవసాయ అధికారి లక్ష్మీనారాయణ తెలిపారు. మండలంలో ఈ సంవత్సరం సుమారు 4వేల ఎకరాల్లో కంది పంటను సాగు చేశారని పదహారు వేల మెట్రిక్ టన్నుల దిగుబడి రావచ్చుని అంచనా వేశారు. కొనుగోల కేంద్రంలో కనీస మద్దతు ధర ప్రభుత్వం ఏడు వేలుగా నిర్ణయించిన బహిరంగ మార్కెట్లో ముందు రోజు కొన్న రేటుకు మరునాడు కొనుగోలు కేంద్రంలో అదే రేటుకు కొనబడును అని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మండలంలో ఆరవల్లిపాడు, ఇండ్ల చెరువు, వద్దిపాడు, పోలేపల్లి, మంగినపూడి గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం మండలంలోని గంగదేవిపల్లి, తెల్లబాడు గ్రామాల్లోని కంది పంటను ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ అన్నపూర్ణతో కలిసి పరిశీలించారు. కందిలో సస్యరక్షణ చర్యలు చేపట్టినట్లయితే మంచి దిగుబడి సాధించవచ్చు అన్నారు. కందికి అక్కడక్కడ మారుకమచ్చల పురుగు, శనగపచ్చ పురుగు సోకిందని వాటిని నివారణకు లీటర్ నీటికి 5 మి.లీ. వేపనూనెతో పాటు ఇమామెక్ట్ బెంజోయేట్ 1గ్రా.ని కలిపి సాయంత్రం వేళల్లో పిచికారీ చెయ్యాలని సూచించారు.

# ఉపాధిహామీ పథకంపై సోషల్ ఆడిట్



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ఉపాధిహామీ పథకంలో చేపట్టే పనులను పారదర్శకంగా నిర్వహించాలని, రికార్డులు ఎప్పటికప్పుడు పక్కాగా ఉండాలని ఈ విషయంలో ఫీల్డ్ అసిస్టెంట్లు, సిబ్బంది అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని డీఆర్‌డీవో పీడీ అర్జునరావు అన్నారు.శనివారం మండల పరిషత కార్యాలయం అవరణలో ఉపాధి హామీ పనులపై 2022-23 ఆర్థిక సంవత్సరంకు గాను మండల స్థాయి 15వ విడత సోషల్ ఆడిట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ మోపిదేవి విజయ నిర్మల హరనాథ్ బాబు అధ్యక్షతన వహించగా డీఆర్‌డీవో పీడీ అర్జునరావు హాజరయ్యారు.ఈ సందర్భంగా మండల పరిధిలోని గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా 2022-23 ఆర్థిక సంవత్సరంలో చేసిన పనులపై సమగ్ర సామాజిక తనిఖీ నిర్వహణను అయన పరిశీలించారు.గ్రామాల వారీగా వివరాలను సోషల్ ఆడిట్ బృందాన్ని అడిగి తెలుసుకున్నారు.అనంతరం అయన మాట్లాడుతూ మండల పరిధిలోని గ్రామాల్లో 2022-23 ఆర్థిక సంవత్సరానికి రూ.5 కోట్లు పనులు జరిగినట్లు తెలిపారు.వాటిలో 4.50 లక్షలు అవకతవకలు జరిగినట్లు గుర్తించామని అయన తెలిపారు.ఈజీఎస్ కింద రూ.12,200, పీఆర్ కింద రూ.2,96,519 రూపాయలు రికవరికి ఆదేశించినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీడి సువర్ణ, డివిఓ శోభన్, ఎస్ ఆర్ పి విజయభాస్కర్, ఏపీవో, టి ఏ లు ఎఫ్ఎలు పాల్గొన్నారు.

# నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ



మద్దిపాడు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని సంతనూతలపాడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మాజీ శాసనసభ్యులు, ప్రస్తుత పార్టీ ఇన్చార్జి బి.ఎన్.విజయ్ కుమార్ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు శనివారం మద్దిపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మండవ జయంత్ బాబు ఆధ్వర్యంలో నేటి దినపత్రిక సూర్య 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను బి.ఎన్. విజయకుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ పత్రికా రంగంలో నేటి సూర్య దినపత్రికది ప్రత్యేక స్థానం కలిగి ఉన్నది. నిజాలను నిర్భయంగా రాస్తూ వాస్తవాలను ప్రజలకు చేరవేయటంలో సూర్య దినపత్రికది ప్రత్యేక స్థానం. తెలుగు రాష్ట్రాలలో నేటి సూర్య దినపత్రిక అగ్రస్థానంలో నిలిచిన దినపత్రికగా కొనసాగుతుందని అన్నారు.ఈ సందర్భంగా మద్దిపాడు మండల నేటి దినపత్రిక సూర్య రిపోర్టర్ కొణిజేటి గురుబాబును ఆయన అభినందించారు. మంచి నాణ్యతతో, అందంగా సూర్య క్యాలెండర్ ను తీర్చిదిద్దిన యాజమాన్యాన్ని బిఎన్ విజయ్ కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మద్దిపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మండవ జయంత్ బాబు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి అడకా స్వాములు, సీతారాంపురం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకుడు మండవ గోపీచంద్, మద్దిపాడు మండల తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రెబ్బవరపు ప్రభాకర్ రావు, దొడ్డవరప్పాడు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకుడు ముల్లూరి మురళి, ఘడియపూడి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకుడు కవల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 22 భారతీయులందరికి పండుగ రోజు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: అయోధ్య రామమందిరంలో ఈనెల 22న బాలరాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా భారతీయులందరికీ ఆ రోజు పండుగ రోజు అని భట్టిప్రోలు మండలం ఐలవరం గ్రామానికి చెందిన సమరసత సేవా ఫౌండేషన్ బాపట్ల జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు అన్నారు. శనివారం ఆయన భట్టిప్రోలు లో మాట్లాడుతూఅయోధ్య బాల రాముని ప్రతిష్ఠా సందర్భంగా 22న అన్ని దేవాలయాలలో,రామాలయాలలో ఉదయం 11 గంటల నుండి మధ్యా హ్నం ఒంటిగంట వరకు "శ్రీరామ జయ రామ జయ జయ రామ"మరియు" హనుమాన్ చాలీసా" "సుందరకాండ" పారాయణ భజన సంకీర్తనలు నిర్వహించుకోవాలని సాయంత్రం గం 6 గం ల నుండి ఇంటి ముందు దీపోత్సవం, దీపాలు వెలిగించుకుని కనీసం ఐదు దీపాలు తగ్గకుండా వెలిగించుకొని మన కు చేరిన,స్వామి దగ్గర ఉంచిన అక్షిత లకు నమస్కరించి శిరస్సున ధరిం చాలి. లేదా పెద్దల చే దీవింపబడాలని,ఆ విధంగా చేసి అయోధ్య రాముని ప్రతిష్ఠా మహోత్సవానికి హాజరైన ఫలితాన్ని పొందాలని హేమశంకరరావు తెలిపారు.

## రైతుల పంటలు ఎండిపోతున్న పట్టించుకోని ప్రభుత్వం

రేపల్లె, మేజర్‌న్యూస్: రైతుల పంటలు ఎండిపోతున్న పట్టించుకోని ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అని చెప్పుకుంటూ రైతులను నట్టేట ముంచిన ఘనత జగన్ రెడ్డికే దక్కిందని తెలుగుదేశం పార్టీ రైతు కార్యదర్శి మాజీ జడ్పిటిసి సభ్యులు మేక వెంకట శివరామకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుంచి రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఏ సామాజిక వర్గం కూడా సంతోషంగా లేరని ఇలాంటి ప్రభుత్వాన్ని సాగనంపడానికి ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి విజన్ కలిగిన చంద్రబాబు నాయుడుకు మద్దతు పలకాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రైతు సంఘం నాయకులు వెంకటేశ్వరరావు, చింతారావు, వెంకట్, సుబ్బారావు, రేపల్లె రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.



















ఒంగోలులో డిజే బర్త్‌డే సంబరాలు అదుర్స్

అర్ధరాత్రి నుంచే బికే అపార్ట్‌మెంట్‌లో మొదలైన సంబరాలు

తూర్పునాయుడుపాలెంలో తల్లిదండ్రుల ఆశీస్సులు

వల్లూరమ్మ గుడిలో ప్రత్యేక పూజలు

మినీ స్టేడియం వద్ద నుంచి భారీ బైక్ ర్యాలీ

విక్టరీ సింబల్‌తో అభిమానులకు దామచర్ల అభివాదం

అడుగడుగునా జననీరాజనం, భారీ గజమాలతో ఘన సత్కారం

ఎన్టీఆర్ భవన్‌లో కార్పొరేటర్లు భారీ కేక్ ఏర్పాటు

శుభాకాంక్షలు తెలిపిన తెదేపా ప్రజాప్రతినిధులు, ఇన్‌ఛార్జిలు, జనసేన నేతలు, అభిమానులు

50 మంది పేద మహిళలకు తోపుడు బండ్లు పంపిణీ

# అట్టహాసంగా 'డిజె' జన్మదిన వేడుకలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : మాజీ శాసన సభ్యులు, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ బర్త్‌డే సంబరాలు అదుర్స్ అనిపించాయి. పార్టీ శ్రేణులు, అభిమానులు ఒంగోలులో అట్టహాసంగా వేడుకలను నిర్వహించారు. అర్ధరాత్రి నుండి వేడుకలు మొదలైయ్యాయి. డిజే నివాసం ఉండే బికే అపార్ట్‌మెంట్‌లో అర్ధరాత్రి అభిమానులు ఏర్పాటు చేసిన వేడుకల్లో దామచర్ల పాల్గొని కేక్ కట్ చేశారు. ఉదయం తూర్పునాయుడు పాలెం వెళ్లి తల్లిదండ్రుల ఆశీస్సులు తీసుకొని, వల్లూరమ్మ గుడిలో దామచర్ల ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నగరంలోని మినీ స్టేడియం నుండి భారీ బైక్, కారు ర్యాలీ నిర్వహించారు. కారుపై కూర్చొని అభిమానులకు దామచర్ల విక్టరీ సింబల్‌తో అభివాదం చేస్తూ ర్యాలీలో ముందుకు సాగారు. మినీ స్టేడియం నుండి ప్రకాశం భవనం మీదగా కోర్ట్ సెంటర్, బైపాస్ రోడ్, కర్నూల్ రోడ్డు మీదగా ఒంగోలు అసెంబ్లీ కార్యాలయం (ఎన్టీఆర్ భవన్)కు ర్యాలీ చేరుకుంది. ఈ ర్యాలీలో యువత, తెలుగు మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. డిజే సాంగ్‌లతో ర్యాలీ దద్దరిల్లింది. పార్టీ కార్యాలయంలో నగర కార్పొరేటర్లు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ కేకును దామచర్ల కట్ చేశారు. జనార్ధనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపేందుకు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ఈ సందర్భంగా సుమారు 50 మంది పేదల మహిళలకు డిజే




ట్రస్ట్ ద్వారా ఆయన సతీమణి నాగసత్యలతతో కలిసి తోపుడు బండ్లు పంపిణీ చేశారు. అనంతరం భోజనం ఏర్పాటు చేశారు.

అనంతరం పార్టీ కార్యాలయంలో టిడిపి ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, పార్టీ ముఖ్య నేతలు, జనసేన నేతలు, వీరమహిళలు, తెలుగు మహిళలు అభిమానులు దామచర్లకు పుష్ప గుచ్చాలు అందజేసి దామచర్లకు పుట్టిన రోజు శుభాకాంక్షలను తెలియజేశారు. టిడిపి జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ, కందుకూరు ఇన్‌చార్జ్ ఇంటూ రు నాగేశ్వరరావు, కోటపాటి జనార్ధన్, గోరంట రవికుమార్, పమిడి రమేష్, మంత్రి శ్రీనివాసరావు, కార్పొరేటర్లు దాచర్ల వెంకట రమణయ్య, అంబూరు శ్రీనివాసరావు, మస్తానమ్మ, ఓట్స్ వర్క్, తిప్పరమల్లె రవితేజ, వేమూరు అశ్వినిలు, టిడిపి, జనసేన నాయకులు, అభిమానులు పాల్గొని దామచర్లకు పుష్ప గుచ్చాలు అందజేసి పుట్టిన రోజు శు భాకాంక్షలను తెలియజేశారు.




## అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి పనిచేస్తాం



కనిగిరి, మేజర్‌న్యూస్: వైసీపి అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి కనిగిరి నియోజకవర్గం సమన్వయ కర్త హనుమంతునిపాడు జడ్పిటీసి సభ్యులు దద్దాల నారాయణ యాదవ్ విజయానికి కలిసి కట్టుగా పని చేస్తామని పిడిసిసి బ్యాంకు చైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి, కనిగిరి, వెలిగండ్ల జడ్పిటీసిలు మడతల కస్తూరిరెడ్డి, గుంటక తిరుపతిరెడ్డి అన్నారు.స్థానిక జడ్పిటీసి కార్యాలయంలో శనివారం విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గం వైకాపా ఇంచార్జి మార్పులో ఎటువంటి రాజకీయాలు లేవని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇంచార్జీల మార్పులు చేస్తున్నట్లు చెప్పారు. పార్టీలో చిన్న చిన్న విభేదాలు ఉండడం సహజమని ఎమ్మెల్యే, అందరిని కలుపుకొని పార్టీ విజయానికి కృషి చేస్తామని తెలిపారు.సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి గెలుపే లక్ష్యంగా అధిష్టానం ఎవ్వరికి టిక్కెట్ ఇచ్చినా సమిష్టిగా పని చేస్తామని చెప్పారు. 2, 3 రోజుల్లో వైకాపా సమన్వయ కర్త కనిగిరి వస్తాడని అందరూ స్వాగతించాలని కోరారు. ఈ సమావేశంలో వైకాపా నాయకులు రామన తిరుపతిరెడ్డి, ఓకే రెడ్డి, వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, కె.వెంకట రత్నం, ఎమ్.కృష్ణారెడ్డి, పి.సుబ్రహ్మణ్యం, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, ఎమ్.సుధాకర్ రెడ్డి ఉన్నారు.

## పట్టణాభివృద్ధి వైసీపీ తోనే సాధ్యం



రేపల్లె, మేజర్‌న్యూస్: పట్టణ అభివృద్ధి వైసీపీ ప్రభుత్వం తోనే సాధ్యం అయ్యిందని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణా రావు అన్నారు శనివారం పట్టణ అభివృద్ధికి అవసరమైన జెసిబి సెప్టిక్ ట్యాంకర్ లను ఆయన లబ్ధిదారులకు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో మురుగునీరు పారుదల కు ప్రత్యేకమైన నిధులను కేటాయించి ప్రతి వార్డులో మురుగు కాలవలు నిర్మించిన ఘనత మా ప్రభుత్వానికే దక్కిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ దేవినేని మల్లిఖార్జున రావు,రేపల్లె నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ ఈవూరి గణేష్, రేపల్లె పట్టణ మున్సిపల్ చైర్మన్ కట్ట మంగా , రేపల్లె పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం రాధాకృష్ణమూర్తి, వైస్ చైర్మన్లు తూనుగుంట్ల కాశీ విస్వనాథ్ గుప్తా,గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ విజయ సారది, కౌన్సిలర్లు,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శోభాయాత్రజి అయోధ్య రామ మందిర ప్రతిష్ట



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా పిట్టల వాని పాలెం మండలంలోని ఖాజీపాలెం గ్రామం లో ఈ నెల 22 వ తేదీ సోమ వారం అయోధ్య లో రామమందిర ప్రతిష్ట మహోత్సవం ను పురస్కరించుకొని 21 వ తేదీ ఆదివారం రాముల వారి అక్షతలు శోభాయాత్ర గా పిట్టలవాని పాలెం మండలం లోని అన్ని దేవాలయాల వద్దకు వెళ్ళి అక్షతలు సమర్పించడం జరుగుతుంది అని భక్తులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలి అని కార్యక్రమ నిర్వహణ కమిటీ వారు తెలియ చేసారు.ఈ సమావేశంలో దెందుకూరి రామ రాజు, కుసంపుడి దేవేంద్ర రాజు, గోకరాజు సుబ్బ రాజు, కొత్తపల్లి దనుంజేయ వర్మ, అనంత చక్రవర్తి, బృందావనం గోపి చంద్, తోటకూర శ్రీనివాస రాజు, కనుమూరి మురళి,విజయ రామ గోపాల్ చింటు తదితరులు పాల్గొన్నారు.

# చేనేత మహాసభలకు తరలిన నాయకులు

భట్టిప్రోలు,మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేసేందుకు సంఘ రాష్ట్ర కమిటీ సభ్యులు గొట్టుముక్కల బాలాజీ అధ్వర్యంలో చేనేత నాయకులు,చేనేత కార్మికులు తరలి వెళ్లారు.శనివారం భట్టిప్రోలు గ్రామ చేనేత కార్మికులు రాష్ట్ర మహాసభలకు ఏర్పాటుచేసిన ప్రత్యేక వాహనాలలో తరలి వెళ్లారు.ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం13వ రాష్ట్ర మహాసభలు శని,ఆదివారాల్లో గుంటూరు జిల్లా మంగళగిరిలోని మార్కండేయ పద్మశాలియ కళ్యాణ మండపం నందు రెండు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. స్వాతంత్ర్య ఉద్యమాన్ని ఖద్దరు వస్త్రాలతో స్వాతంత్ర్య సమర యోధులు పోరాటాన్ని నడిపిన విషయాన్ని గుర్తు చేశారు.విదేశీ వస్త్రాలను బహిష్కరించండి,స్వదేశీ వస్త్రాలను దరించండి అని మహాత్మా గాంధీ ఇచ్చిన పిలుపు మేరకు దేశవ్యాప్తంగా ప్రజలు రోడ్లపైకి వచ్చి విదేశీ వస్త్రాలను దగ్ధం చేసి, స్వాతంత్ర్య ఉద్యమాన్ని మలుపు తిప్పిన చరిత్ర చేనేత పరిశ్రమకు ఉందన్నారు.అలాంటి చేనేత పరిశ్రమ పట్ల పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల కారణంగా రోజురోజుకు పరిశ్రమ సంక్షోభంలో కూరుకుపోతున్నదన్నారు.నేతన్నలకు ఉపాధి కరువవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం చేనేతపై జిఎస్టిని విధించి నేతన్నలకు ద్రోహం చేసిందన్నారు. రాష్ట్రంలోని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నేతన్న నేస్తం పథకం పేరు



తో కార్మికులకు ఉన్న సంక్షేమ పథకాలను నిలిపివేసి నేతన్నలను మోసం చేస్తుందన్నారు.చేనేత పరిశ్రమ, కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చించి భవిష్యత్తు పోరాటాలను రూపొందించు కునేందుకు ఈ మహాసభ నిర్వహిస్తున్నామన్నారు.చేనేత మహాసభకు బయలుదేరిన వారిలో నల్లమోలు కృష్ణ, కొసనం బాలకృష్ణ, మోహనరావు,కొడాలి కోటేశ్వరరావు, తదితర చేనేత నాయకులు,చేనేత కార్మికులు ఉన్నారు.

## శ్రీ మహాలక్ష్మీ స్తూపం నమూన విడుదల

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలో గల దత్తక్షేత్రం నందు నిర్మిస్తున్న శ్రీ మహాలక్ష్మీ దేవి స్తూపం నిర్మాణం నిమిత్తం డా.ఏంచెర్ల సుబ్బ నరసింహ చంద్రశేఖర్ వీరి ధర్మపత్ని డా.ప్రత్తి వెంకట సాయి సుస్మిత రూ.1,00,116లు చెక్ అందచేశారు. వీరు దేవస్థాన అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు అల్లుడు, కుమార్తె శ్రీమహా లక్ష్మీ స్తూపం నిర్మాణం నిమిత్తం ఎన్నో డిజైనులు చూసి చివరగా యీ డిజైన్ నిర్మాణం నిమిత్తం నిర్ణయం చేయుట జరిగినది. ఆలయంనకు ఏర్పాటు చేస్తున్న ప్రహరీ నిర్మాణం దాదాపుగా పూర్తి స్థాయి కి చేరుకుంటూ, ఉత్తర ఈశన్యంలో నిర్మాణం శరవేఘంగా జరుగుతున్నది. ఇంతటి అద్భుత దత్తాత్రేయ క్షేత్రం ప్రధాన కార్యక్రమంలో దాతృత్వం వహించి స్వామి కృపకు పాత్రులు అవ్వ గలరు అని భక్తులను కోరుతున్నాము. ఈ సందర్భంగా ఆలయ కన్వీనర్ కె.ప్రమీల



దేవి, అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు, కార్యదర్శి నున్నా శివప్రసాదరావు, కరణం మురళీ కృష్ణ, కొల్లూరి గోపాలరావు, దత్త పరివార్ బండ్ల చంద్ర, రమాదేవి, రాజేశ్వరి, కుమారి, లక్ష్మి తదితరులు పాల్గొని స్తూపం నమూన అవిష్కరించారు. ఈ సందర్భంగా కె.ప్రమీల దేవి మాట్లాడుతూ క్షేత్రంకు సహకారం అందిం చారన్నారు. ఈ క్షేత్ర నిర్మాణ కార్యక్రమంలో పాలు పంచుకొని స్వామి కృపా కటాక్షములు పొందాలని కోరుతూ, స్వామి మండపం నందు 21ప్రదక్షణిలు చేసినచో సంకల్పం సిద్ధిస్తుంది.ఈ క్షేత్రంలో అష్టలక్ష్మీ విగ్రహాలు ఏర్పాటు చేసుకొని, లక్ష్మీ మంత్ర లిఖిత లేఖలు ఈ స్తూపం నందు దత్త జయంతి వేడుకలు సందర్భంగా నిక్షిప్తం చేసి, దానిపై స్తూపం అద్భుతంగా ఏర్పాటు సంకల్పం అయినది అని అన్నారు.

## నూతన విద్యుత్ ట్రాన్సఫర్మర్ రిపేర్ షెడ్‌ను ప్రారంభించిన కరణం

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని దేశాయిపేటలో 20 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన విద్యుత్ ట్రాన్స్ఫర్మర్స్ రిపేర్ షెడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమానికి చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యుత్ ఎస్ఈ సత్యనారాయణ, మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరరావు, వేటపాలెం పార్టీ అధ్యక్షులు బొడ్డు సుబ్బారావు, రామన్నపేట సర్పంచ్ కందేటి రమణ, ఉప సర్పంచ్ దంతం వెంకట సుబ్బారావు, వైస్ ప్రెసిడెంట్ జంగిలి రామారావు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు పులి వెంకటేశ్వర్లు, జేసీఎస్ మండల ఇంచార్జీ లేళ్ల శ్రీధర్, జిడుగు



మస్తాన్, విద్యుత్ ఈఈ థామస్ జానీ, ట్రాన్స్ఫర్మర్స్ డిఈ టి.గోపాల్రావు, కన్సెక్షన్ డిఈ కట్టా వెంకటేశ్వర్లు, చీరాల డిఈ శ్రీనివాసరావు, వేటపాలెం డిఈ శ్రీనివాసులు, ఏఈలు తదితర అధికారులు పాల్గొన్నారు.

# రానున్న తరానికి మేధావుల విగ్రహాలే ఆధారం

రేపల్లె, మేజర్‌న్యూస్: జై సిం కోసం రాష్ట్రం కోసం శ్రమించిన వ్యక్తుల జీవితాలను రానున్న తరాలు అందించాలంటే కచ్చితంగా విగ్రహాలు ఏర్పాటు చేయాల్సిందేనని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు శనివారం పట్టణంలో త్వరలో నూతనంగా ఏర్పాటు చేయనున్న జాతిపిత మహాత్మా గాంధీ, అమరజీవి పొట్టి శ్రీరాములు, మాజీ ముఖ్యమంత్రి,మాజీ గవర్నర్ కొనిజేటి రోశయ్య, విగ్రహాల భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మోపిదేవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మహనీయులను స్మరించుకోవాలని తద్వారా రానున్న తరాలకు వారి విగ్రహాలే దిక్సూచిగా మారతాయి అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ దేవినేని మల్లిఖార్జున రావు, రేపల్లె నియోజకవర్గం వైఎస్ఆర్



కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ ఈవూరి గణేష్,రేపల్లె పట్టణ మున్సిపల్ చైర్మన్ కట్ట మంగా, రేపల్లె పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం రాధాకృష్ణమూర్తి, వైస్ చైర్మన్లు కౌన్సిలర్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కులగణన పక్కాగా చేపట్టాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న కుల గణన ప్రక్రియ మున్సిపాలిటీ పరిధిలో పక్కాగా చేపట్టాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. శనివారం కనిగిరి మున్సిపల్ చైర్మన్ ఛాంబర్‌లో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన సర్వే ప్రక్రియ ప్రతి ఇంటిలోని వారి వివరాలను పొరపాట్లు లేకుండా జాగ్రత్త వహించి యాప్ నందు నమోదు చేయాలని ఆయన అన్నారు. ఈనెల 19 నుండి 28 వరకు జరిగే కుల గణన సర్వే ప్రక్రియ కనిగిరి పట్టణంలోని మున్సిపాలిటీ పరిధిలో నిర్దేశిత గడువు మేరకు పూర్తిచేయాలని సూచించారు. సర్వేలో వాలంటీర్స్ సచివాలయ సిబ్బం ది నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా విధు లు సక్రమంగా నిర్వర్తించి కుల గణన ప్రక్రియ పూర్తి చేయాలని ఆయన కోరారు.

## అంగన్వాడీ ఆయా పోస్టులకు 27వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: టంగుటూరు ప్రాజెక్టు పరిధిలోని జరుగుమల్లి మండలంలో రెండు ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటిని ఈనెల 27వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని సిడిపిఓ మల్లేశ్వరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మండలంలో జరుగుమల్లి సెక్టార్ పరిధిలో వావిలేటిపాడు గ్రామం ఎస్సీ కాలనీలో కామేపల్లి సెక్టార్ పరిధిలో వదినేని వారిపాలెం జనరల్‌లో అంగన్వాడి ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటిని ఈనెల 27వ తేదీ లోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు.

## గ్రూప్1 దరఖాస్తు చివరి తేదీని పొడిగించాలి



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: గ్రూప్ 1 నోటిఫికేషన్ కు అర్జీ చేసు కునే కాలపరిమితిని పొడిగించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్య క్షులు యార్లగడ్డ గోపి డిమాండ్ చేశారు.శనివారం వేమూరు లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం గ్రూప్-1నోటిఫికేషన్ డిసెంబర్ 8వ తేదీన ఇవ్వడం జరిగిం దన్నారు.ఆన్లైన్ అప్లికేషన్లు జనవరి1వ తేదీ నుండి స్వీకరించడం జరుగుతుందని ప్రకటించారని,జనవరి 21వ తేదీ గం 23.59 ల వరకు అప్లికేషన్లు స్వీకరించడం జరుగుతుందని, నోటిఫికేషన్ లో తెలియజేయడం జరిగిందన్నారు.కానీ జనవరి 10వ తారీఖు నుంచి అభ్యర్థులు గ్రూప్ 1 అప్లై చేయడానికి,ఆన్లైన్లో పేమెంట్ చేయడానికి ప్రయత్నిస్తుంటే ఆ పేమెంట్ కాలేదని, దీనివల్ల అనేకమంది నిరుద్యోగులు గ్రూప్ వన్ కు అప్లై చేసుకోలేని పరిస్థితి రాష్ట్రంలో నెలకొని ఉందనిగోపి తెలియజేశారు.కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గ్రూప్1 చివరి తేదీని మార్చవలసిందిగా యార్లగడ్డ గోపి డిమాండ్ చేశారు. లేకుంటే జిల్లా లోని నిరుద్యోగుల పక్షాన కాం గ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వేమూరు మండల యువజన నాయకులు దాసరి నాగబాబు,యార్లగడ్డ రాజేష్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కార్యకర్తలకు టీడీపీ మద్దతు



కంభం, మేజర్‌న్యూస్: మండలంలోని కందులాపురం సెంటలో అంగన్వాడిల దీక్ష 40వ రోజుకు చేరిన క్రమంలో అంగన్వాడి కార్యకర్తలకు మేమున్నా మంటూ మద్దతు తెలిపిన కంభం టిడిపి నాయకులు ఈ దీక్షలో భాగంగా టిడిపి నాయ కులు మాట్లాడుతూ అంగ న్వాడీల కార్యకర్తలు, ఆయాలు గత 40 రోజులుగా దుమ్ము ధూళికి రోడ్లమీద ఉంటూ వారి దీక్షలను కొనసాగిస్తున్న ఈ గుడ్డి ప్రభుత్వం వీరిపై కరుణ చూపడం లేదు. ఈ కార్యక్రమంలో కంభం మండల టిడిపి నాయకులు సిఐటియు నాయకులు, ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

# బీసీల వెన్ను విరుస్తున్న జగన్ రెడ్డి :ఉగ్ర





కనిగిరి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో బీసీలపై దాడులు, అక్రమ కేసులు, జైలు నిర్బంధాలు తప్పా వైకాపా వారి అభ్యున్నతికి ఎలాంటి చర్యలు తీసుకోలేదని కనిగిరి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి విమర్శించారు. స్థానిక అమరావతి గ్రౌండ్‌లో జయహో బీసి సమావేశం శనివారం ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వ హించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ వైకాపా నాలుగున్నర ఏళ్ళ పాలనలో జగన్రెడ్డి ముఠా 74 మంది బీసీ నేతల్ని క్రూరంగా నరికి చంపడంతోపాటు 5 వేల మంది బీసీలపై దాడులు చేసి అక్రమ కేసులు, జైలు నిర్బంధాలు చేసారని ఆరోపించారు.రూ.75,760 కోట్ల బీసీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించారని తెలిపారు. ఆదరణ లాంటి 30కి పైగా బీసీ సంక్షేమ పథకాలు రద్దు చేసిన ఘనత వైసిపికే దక్కిందన్నారు. రిజర్వేషన్లు 34శాతం నుండి 24శాతంకి తగ్గించి 16,800 రాజ్యాంగబద్ద పదవులు దూరం చేశారని అన్నారు. 14 లక్షల ఎకరాల అసైన్డ్ భూములు కబ్జా చేస్తున్నారని అందులో అత్యధిక భాగం బీసీలవేనని చెప్పారు. 70వేలకు పైగా బీసీ బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయలేదన్నారు.13 బీసీ భవనాలు, 1187 కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలను నిలిపివేశారని పేర్కొన్నారు.సీనియారిటీలో 5వ స్థానంలో ఉన్న ద్వారకాతిరుమలరావు (బీసీ) తప్పించి 16వ స్థానంలో ఉన్న రాజేంద్రనాథ్ రెడ్డిని డీజీపీగా నియమించిన ఘనత జగన్ రెడ్డిదని అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీసిలు వైకాపాకు ఓట్ల రూపంలో బుద్ది చెప్పాలని కోరారు. ఐకమత్యంగా పోరాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. జగన్ ప్రభుత్వంలో జగన్ వర్గీయులే బాగుపడ్డారు కానీ ఎవరూ బాగుపడింది లేదు. తండ్రిని చూసి ఒక్క ఛాన్స్ ఇస్తే స్వార్ధబుద్ధితో జగన్ అన్ని వర్గాలను ఇబ్బంది పెట్టాడు. ఒక్క చాన్స్ ఇవ్వడంతో 5 ఏళ్ళు వెనుకబడిపోయామన్నారు. భవిష్యత్తు బాగుపడాలి అనే ఆశయంతో ఎవరైతే అభివృద్ధి చేయగలుగుతారో వారికే పట్టం కట్టండి.బీసీలకు అండగా ఉండేది ఒక్క తెలుగుదేశం పార్టీ మాత్రమే అన్నారు. అందరం బాధ్యతగా కష్టపడండి నేను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఓటు వేసే ముందు ఒక్కక్షణం ఆలోచించండంటూ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పట్టణ టీడీపి అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులు రెడ్డి, సిహెచ్ తిరుపాలు, ఇండ్ల నరసయ్య, మనోహర్, షేక్ షరీఫ్, బారా ఇమామ్, కె.మౌలాలి, గవదకట్ల మాలకొండయ్య, జి.నరసింహారావు, యల్లమంద, దొరసాని, జంషీర్, కె.వీరయ్య, డి.మాధవ, కె.బాల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల బిజెపి జిల్లా ఇన్చార్జిగా గిద్దలూరు వాసి పిడతల రమేష్ కుమార్ రెడ్డి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి కిసాన్ మోర్చ ఆంధ్రప్రదేశ్‌లో అన్ని జిల్లాలకు జిల్లా ఇంచార్జ్‌లుగా నూతనంగా వచ్చిన అందరికి కృతజ్ఞతలు తెలియచేశారు. అలాగే కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడుగా ఉ్న పిడతల రమేష్ కుమార్ రెడ్డిను నంద్యాల జిల్లా ఇంచార్జిగా నియామించినందుకు కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కుమారస్వామికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.సురేంధనాధరెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. నంద్యాల జిల్లాలో కిసాన్ మోర్చాలో నాకు ఇచ్చిన ఈ బాధ్యతనే భగవంతుడి సహాయంతో నెరవేరుస్తానన్నారు.

## ముండ్లమూరులో రాస్తోరోకో



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: అంగన్వాడీల సమస్యలను పరిష్కరిం చాలని, న్యాయమైన కోర్కెలు తీర్చాలని కోరుతూ ముండ్లమూరులో సి.పి.ఎం ఆధ్వర్యంలో రాస్తో రోకో నిర్వహించారు. 40రోజులు నుండి అంగన్వాడీలు ధర్నాలు చేస్తుంటే జగన్ ప్రభుత్వం పట్టించుకున్న దాఖలాలు లేవని సి.పి.ఎం మండల కార్యదర్శి వెల్లంపల్లి ఆంజనేయులు అన్నారు. ముండ్లమూరులో రాస్తో రోకో నిర్వహించారు. దీనితో వాహనాలు రాక పోకలు నిలిచి పోయాయి. స్థానిక పోలీసులు సి.పి.ఎం నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

## చిరు వ్యాపారులతో యువనేత అమర్నాధ్



చీరాల, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జి అయిన ఎంఎం కొండయ్య తనయుడు అయిన యువనేత యం గౌరీ అమర్నాధ్ చిరు వ్యాపారు లను కలుసుకున్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఉన్న చిరువ్యాపారులను గౌరీ అమర్నాధ్ శనివారం కలుసుకుని వారి సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా గౌరీ అమర్నాధ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే చిరువ్యాపారుల సమస్యలు కూడా తీరిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు గజవల్లి శ్రీనివాసరావు, కిషోర్, రంగరాజు, రజనీకాంత్, కాళిదాసు తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజల భవిషత్తుకు బాబు గ్యారెంటీ



చీరాల, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ రానున్న ఎన్నికల్లో అధికారంలోకి వస్తే రాష్ట్ర ప్రజల ఉజ్వల భవిషత్తుకు చంద్రబాబునాయుడు గ్యారంటీ ఇస్తారని సున్నం సుబ్బారావు అన్నారు. మండలంలోని అక్కాయిపాలెం పంచాయితీలో శనివారం నియోజకవర్గ ఇంచార్జి మద్దులూరి మాల కొండయ్య ఆదేశాల మేరకు నాయకుడు సున్నం సుబ్బారావు భవిషత్తుకు బాబు గ్యారెంటీ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సున్నం సుబ్బారావు మాట్లాడుతూ రాష్ట్రం టిడిపి పాలనలోనే అభివృద్ధి సాధించగల్గుతుందని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం ఇంటింటికి మినీ మేనిఫోస్టో కరపత్రాలను పంపిణీ చేశారు.

## మృతుల కుటుంబానికి కరణం పరామర్శ



చీరాల రూరల్, మేజర్ న్యూస్: విద్యుదాఘాతం కారణం మరణించిన మృతుల కుటుంబాన్ని శాసన సభ్యుడు కరణ ం బలరాం కృష్ణమూర్తి పరామర్శించారు. మండలంలోని తోటవారిపాలెం గ్రామానికి చెందిన కోటమ్మ, శ్రీనివాసులు విద్యుత్ ప్రమా ,దానికి గురై మృత్యువాత పడ్డారు. విషయం తెలుసుకున్న కరణం బలరాం శనివారం మృతుల నివాస గృహానికి చేరుకుని పార్థీవ దేహాలకు పూలమాలలు వేసి, ఘన నివాళి అర్పించారు. అనంతరం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ జంజనం శ్రీని వాసరావు, మాజి వైస్ ఎంపీపీనాదెండ్ల కోటేశ్వరరావు, నాయకులు కట్టా గంగయ్య, దంతం హనుమంతు, ప్రతాప్, సుకీర్తన తదితరులు పాల్గొన్నారు.

## 26న రైతాంగ కార్మిక ట్రాక్టర్ బైక్ ర్యాలీలను జయప్రదం చేయండి

### - సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు పిలుపు



ఒంగోలు, మేజర్‌న్యూస్: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న రైతాంగ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా గణతంత్ర దినోత్సవం రోజున అంబేద్కర్ విగ్రహానికి విజ్ఞాపన పత్రాలు, ట్రాక్టర్,మోటార్ సైకిల్ ర్యాలీలను జయప్రదం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు పిలుపునిచ్చారు. ఒంగోలులోని ఎల్బీజీ భవన్‌లో కార్యక్రమ సన్నాహక సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా చుండూరి రంగారావు మాట్లాడుతూ రెండు పర్యాయాలు చెప్పిన అబద్ధం చెప్పకుండా అబద్ధాలు చెప్పి కేంద్రంలో మోడీ బిజెపి ప్రభుత్వం ఏర్పడిందన్నారు. తిరిగి అబద్దాలతో మరోమారు అధికారం చేపట్టేందుకు మోడీ ప్రయత్నిస్తున్నాడని అన్నారు. దేశంలో లౌకిక తత్వాన్ని అణిచివేస్తూ, నాగరిక ప్రపంచం సిగ్గుపడేలా మహిళల పట్ల జుకుబ్సా కరంగా ప్రవర్తిస్తూ, దేశ సంపదను కొద్దిమంది కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్న బిజెపిని రానున్న ఎన్నికలలో తరిమికొట్టడమే లక్ష్యంగా సంయుక్త కిసాన్ మోర్చా, కార్మికులను కలుపుకొని, ప్రజా సమస్యలే తమ సమస్యలుగా భావిస్తూ సుదీర్ఘ పోరాటానికి సన్నద్ధమైందన్నారు.ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే వీరారెడ్డి మాట్లాడుతూ 2022 కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకు వచ్చిన 3 నల్ల వ్యవసాయ చట్టాలను వ్యతిరేకిస్తూ రైతాంగం ఐక్యంగా ఢిల్లీని చుట్టుముట్టి పోరాటాలు చేసిందన్నారు. ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పమిడి వెంకట్రావు మాట్లాడుతూ రాష్ట్రంలోని జగన్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ సూచనల ప్రకారం భూ హక్కు చట్టం తెచ్చింది అన్నారు. ఇది రైతు ప్రయోజనాలకు నష్టంగా ఉందన్నారు. ఏఐటీయూసీ జిల్లా నాయకులు పివిఆర్ చౌదరి మాట్లాడుతూ ఈనెల 26న జరిగే ట్రాక్టర్ బైక్ ర్యాలీలలో కార్మికుల విరివిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఇంకా సిఐటియు జిల్లా కార్యదర్శి జి.శ్రీనివాసులు, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శికంకణాల ఆంజనేయులు, ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి.బాలకోటయ్య, ఏపీ రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు లలిత కుమారి, ఐద్వా జిల్లా నాయకులు కంకణాల రమాదేవి, ఏకేకే ఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భీమవరపు సుబ్బారావు తదితరులు పాల్గొని, ర్యాలీని విజయవంతం చేసేందుకు తర్వాత సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

## ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోండి

చీరాల, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత శిక్షణను నిరుద్యోగ యువతీ మరియు యువకులు సద్వినియోగం చేసుకోవా లని అధికారి తమ్మాజీరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక వైఏ మహిళబూ డిగ్రీ కళాశాలలో మూడు నెలల పాటు నిర్వహించే ఉచిత శిక్షణకు ఆసక్తి కల్గిన వారు సంప్రదించాలని ప్రకటనలో సూచించారు. డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్, టైలరింగ్, హెల్పర్ ఎలక్ట్రీషియన్ కోర్సులలో ఉచిత శిక్షణ ఇవ్వబడుతుందని 10వ తరగతి ఆపై విద్యార్హత కల్గిన వారు 7981443777 నెంబర్‌ను సంప్రదించాలని వివరాలను తెలుసుకోవాలని అధికారి తమ్మాజీరావు ప్రకటనలో పేర్కొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగే మండల స్థాయి ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల ముగింపు సమావేశంలో ఎంపిడిఓ ఎన్.విజయ, యల్.చెంచమ్మ విద్యాశాఖాధికారులు ప్రసాద్ రావు,



రమణయ్య శనివారం పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు నియోజకవర్గ స్థాయి జరిగే పోటీల్లో విజయం సాధించాలని తెలిపారు. గెలుపొందిన క్రీడా కారులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు రమాదేవి, ఓగుబోయిన శ్రీను, సుబ్బారావు, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు బెదిరింపు ధోరణలు మానుకోవాలి

ఉలవపాడు, మేజర్‌న్యూస్: స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్వాడీల ఆందోళన శనివారం జరిగింది.ఈసందర్భంగా అంగన్వాడీలు వినాయకుడి వద్ద రాస్తారోకో నిర్వహించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి జి. వెంకటేశ్వర్లు, ప్రాజెక్టు లీడర్ ఇంద్రావతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలను బెదిరించడం తొలగిస్తామని హెచ్చరికలు చేయడం సరైంది కాదని, రాష్ట్ర ప్రభుత్వం ఒకపక్క జోల పాడుతూ రెండో పక్క తొడ పాశం పెడతా ఉంటే ఏమిటని, 40 రోజుల నుంచి సమ్మె చేస్తూ ఉంటే ముఖ్యమంత్రి ఒక్కరోజు కూడా మాట్లాడకపోవడం ఎంతవరకు న్యాయమని వారు తెలిపారు. ప్రభుత్వం పట్టింపులకు పోకుండా అంగన్వాడీల న్యాయమైన వేతనం పెంపు సమస్యను పరిష్కరించాలని, లేకుంటే అంగన్వాడీలు రాష్ట్ర ప్రజానీకం తగిన గుణపాఠం చెబుతారని నాయకులు హెచ్చరిక చేశారు. సెక్టార్ లీడర్లు ఎం.పద్మ ప్రసన్న, కత్తి బుజ్జమ్మ, లక్ష్మి, శ్రీదేవి, పాల్గొన్నారు.

# ఎన్నికల ఏర్పాట్లు పటిష్టంగా చేయాలి

## - కందుకూరులో ఈవిఎం ర్యాండమైజేషన్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రం పరిశీలన

కందుకూరు, మేజర్‌న్యూస్: త్వరలో రాబోయే అసెంబ్లీ ,పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పటిష్టంగా చేయాలని నెల్లూరు జిల్లా కలెక్టర్ ఎం .హరి నారాయణన్ సంబంధిత అధికారులకు సూచించారు. శనివారం కందుకూరు నియోజకవర్గానికి సంబంధించి ఈవీఎంలను భద్రపరచడం ,ఈవీఎంల ర్యాండమైజేషన్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రం కోసం టి ఆర్ ఆర్ గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో భవనాలను కలెక్టర్ పరిశీలించారు. నిబంధనలకు అనుగుణంగా కళాశాలలో అనువుగా ఉండే గదులను ఈ వి ఎం ల కోసం ఎంపిక చేసుకుని వినియోగించుకోవాలన్నారు. అలాగే నియోజకవర్గంలో పోలింగ్ కేంద్రాలుగా వినియోగించే పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలలోఅన్ని మౌలిక సదుపాయాలు లేని చోట త్రాగునీరు, టాయిలెట్, విద్యుత్, లైట్లు, ఫ్యాన్లు, రాంపులు 31వ తేదీ నాటికి పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈనెల 22వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రచురితం చేయాలన్నారు. ఈనెల 25వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా జరపాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో, మండల, నియోజకవర్గ, జిల్లా కేంద్రాల లో నిర్వహించి ఓటర్ల ప్రతిజ్ఞ తీసుకోవాలన్నారు. అలాగే అన్ని కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించి యువత చేత ప్రతిజ్ఞ చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ విద్యాధరి, బ్రహ్మయ్య, మున్సిపల్ కమిషనర్ మనోహర్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నాగేశ్వరరావు ,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.





**రాళ్లపాడు నీటిని విడుదల చేయాలి...**

రాళ్లపాడు రిజర్వాయర్ కింద రాళ్లపాడు, సాయి పేట తదితర గ్రామాలలో ఆరుతడి పంటల కు మీరు విడుదల చేయాలని వరికూటి కృష్ణారెడ్డి తో పాటు మరికొందరు రైతులు సబ్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. త్రాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఇరిగేషన్ అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహిధర్ రెడ్డి నియోజకవర్గంలోని సమస్యలపై అభివృద్ధి కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ తో సబ్ కలెక్టర్ కార్యాలయంలో చర్చించారు.

## దామచర్ల జనార్ధన్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన ఇంటూరి నాగేశ్వరరావు



కందుకూరు, మేజర్‌న్యూస్: ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ పుట్టిన రోజు సందర్భంగా టిడిపి కందుకూరునియోజకవర్గం ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు దామచర్లను ఒంగోలులో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జనార్ధన్‌ను సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. నాగేశ్వరరావు వెంట కందుకూరు టిడిపి నాయకులు దామా మల్లేశ్వరరావు, షేక్ రఫీ, షేక్ సలాం, వడ్డెల్ల రవిచంద్ర తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర మంత్రి 'మేరుగ నాగార్జున' పరిచయ కార్యక్రమం

### - ఎమ్మెల్యే టిజేఆర్ డుమ్మా...

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః సంతనూతలపాడు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త, రాష్ట్ర మంత్రి మేరుగ నాగార్జున పరిచయ కార్యక్రమం శనివారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి



ముఖ్యఅతిదిలుగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టరు. బూచేపల్లి శివప్రసాదు రెడ్డి, ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు, జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు హాజరై నారు. తొలుత ముఖ్యమంత్రి వై.యస్. జగన్‌మోహన్‌రెడ్డి, డాక్టరు. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా గోనుగుంట ప్రజలకు జగనన్న ఇళ్లపట్టాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పార్టీ కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు క్రిష్టిపాటి శేఖర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ రాజ్యలక్ష్మి, వైస్ ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, సొసైటీ అధ్యక్షులు, వైఎస్సార్‌పార్టీ శ్రేణులు తదితరులు భారీగా హాజరైనారు.





**- ఎమ్మెల్యే టిజేఆర్ డుమ్మా....**

సంతనూతలపాడు వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర మంత్రి మేరుగ నాగార్జున పరిచయం కార్యక్రమానికి ముఖ్యఅతిధిలులందరూ హాజరైనారు. అయితే వస్తాడకున్న ఎమ్మెల్యే టిజేఆర్ సుదాకర్‌బాబు డుమ్మా కొట్టారు. ఎమ్మెల్యే రాకుండా మొఖం చాటారు. ఎమ్మెల్యే టిజేఆర్ సుదాకర్‌బాబు హాజరుకాకపోవటం పట్ల వైఎస్సార్‌పార్టీ నాయకులు రకరకాలుగా చర్చించుకుంటున్నారు.

## పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే గొట్టిపాటి

అద్దంకి, మేజర్ న్యూస్: కాకాని పాలెం కు చెందిన పలువురిని ఎమ్మెల్యే



గొట్టిపాటి రవికుమార్ శనివారం సాయంత్రం పరామర్శించారు. కాకాని పాలెం కు చెందిన సంధిరెడ్డి కొండలు తండ్రి శ్రీరాములు ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ శనివారం



సాయంత్రం వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న మెల్లంపూడి శ్రీ కుమార్ ను, రోడ్డు ప్రమాదంలో గాయపడి శాస్త్ర చికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న మురకొండ వీరాంజనేయులు ను వారి వారి స్వగృహాలకు వెళ్లి పరామర్శించి ఆరోగ్య విషయమై వాకబ్ చేశారు. ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## దామచర్లకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు



పొదిలి,మేజర్‌న్యూస్: ఒంగోలు మాజీ శాసన సభ్యులు,టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల పుట్టిన రోజు సంధర్భంగా శనివారం మండల అధ్యక్షులు మీగడ ఓబులరెడ్డి,పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్,టిన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి షేక్ గౌస్‌బాష ,బొడ్డు సుబ్బయ్యలు ఒంగోలులోని టిడిపి కార్యాలయంలో కలిసి పుష్పగుచ్చం అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు.

## దామచర్లకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వరికుంట్ల అనిల్

పొదిలి,మేజర్‌న్యూస్: ఒంగోలు మాజీ శాసన సభ్యులు,టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల పుట్టిన రోజు సంధర్భంగా శనివారం టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్(పండు) ఒంగోలులోని ఆయన నివాసంలో కలిసి బొకే,



పుష్పగుచ్చం అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సంధర్భంగా జనార్ధన్‌ను ఆయన శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు.భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొంది ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని కోరారు.జనార్ధన్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన వారిలో యర్రగుంట్ల ఏసు(మేస్త్రి),వరికుంట్ల వెంకట కోటయ్య,వరికుంట్ల బాబు తదితరులు ఉన్నారు.

## దామచర్లకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన కోటపాటి

కందుకూరు,మేజర్‌న్యూస్: తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒంగోలు మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు పుట్టినరోజు సందర్భంగా కందుకూరు నియోజకవర్గం తెదేపా నాయకులు కోటపాటి జనార్దన్ రావు శుభాకాంక్షలు తెలిపారు. కోటపాటి వెంట జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు నూకసాని బాలాజీ తదితరులు ఉన్నారు.



## జాతీయ సేవ పథకంను వినియోగించుకోవాలి

దర్శి, మేజర్‌న్యూస్: రైతులు జాతీయ సేవ పథకంను వినియోగించుకొని, నాణ్యమైన దిగుబడులు, సస్య రక్షణ చర్యలు గురుంచి అవగాహన కల్గి ఉండాలని బాపట్ల వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్ కె.శ్రీనివాసులు కోరారు. మండలంలోని రాజంపల్లి సచివాలయంలో శనివారం జాతీయ సేవ పథకం



కార్యక్రమంను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా పి.ఎ.సి.ఎస్ చైర్మన్ బత్తి నేని వెంకటేశ్వర్లు హాజరు అయ్యారు. ఎన్.ఎస్.ఎస్ పి.ఓ కె.శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ శిబిరం శనివారం నుండి ఈ నెల 25 వరకు జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా మొక్కులు నాటుటా, స్వచ్ఛ భారత్, వయ్యారి భామలు నివారణ, పశు వైద్య శిబిరం, భూసారా పరీక్షలపై అవగాహనా మొదలగు కార్యక్రమాలు చేపట్టానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.వి.కె దర్శి ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ దుర్గా ప్రసాద్, ఎ.డి.ఎ బాలాజీ నాయక్, ఎ.ఓ బాలకృష్ణ నాయక్, ఎ.ఆర్.ఎస్ కిటక శాస్త్ర వేత్త ఎల్.రాజేష్ చౌదరి, కె.వి.కె ఎస్.యం.ఎస్ ఉష, టి.వి.రెడ్డి పాల్గొన్నారు. ఆర్.ఎ.డబ్ల్యూ.ఈ.పి విద్యార్థులు ఆధ్వర్యంలో జాతీయ సేవ పథకం కార్యక్రమం నిర్వహించారు.

## అనారోగ్య సమస్యలతోనే చిన్నారి మృతి

### -వ్యాక్సిన్ వికటించటంతో చిన్నారి మృతి

### చెందినది తల్లిదండ్రులు ఆరోప

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: తమ చిన్నారికి వ్యాక్సిన్ వేయించటం వల్లే మృతి చెందినదని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. వివరాలలోకి వెళితే మండలంలోని వేముల గ్రామానికి చెందిన గజ్జెల శ్రీనివాసరెడ్డి, కుసుమ కుమారి దంపతులు వీరికి ఒక బాబు, పాప ఉన్నారు. పాపకు నాలుగు నెలలు వయస్సు పాపకు శనివారం గ్రామంలో గల ప్రభుత్వ హెల్త్ సెంటర్ నందు వ్యాక్సిన్ వేయించారు. వ్యాక్షిన్ వేసిన అరగంటికి పాప మృతి చెందింది. వ్యాక్సిన్ వేయించటం వల్లే తమ పాప మృతి చెందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. అల్లర ముద్దుగా పెంచుకుంటున్న చిన్నారి కానరాని లోకాల్లోకి వెళ్ళటంతో తల్లిదండ్రులు ఓదార్చటం ఎవరి తరం కాలేదు. దీనిపై ముండ్లమూరు



పి.హెచ్.సి డాక్టర్ జంగా వెంకటేశ్వరెడ్డి వివరణ కోరగా మండలంలో ఎనిమిది సబ్ సెంటర్లు ఉన్నాయని ప్రతి బుధ, శనివారాల్లో సబ్ సెంటర్‌లో వ్యాక్సిన్ వేయటం జరుగుంతుందాన్నారు. వేముల సబ్ సెంటర్ శనివారం ఐదుగురు చిన్నారులకు వ్యాక్సిన్ వేయడం జరిగిందన్నారు. మిగతా వారందరూ ఆరోగ్యంగా ఉన్నారని అన్నారు. చిన్నారులకు వ్యాక్సిన్ వేసిన తర్వాత అర గంట పాటు అబ్జర్‌వేషన్‌లో ఉంచుతామని తెలిపారు. వ్యాక్షిన్ వాళ్ళ కాదని చిన్నారి ఆరోగ్య సమస్యలతో మృతి చెందిందని డాక్టర్ తెలిపారు.

## ఆకలిని తీర్చడం గొప్ప అదృష్టం

చీరాల, మేజర్ న్యూస్: ఆకలితో ఉన్న వారి కడుపు నింపడం గొప్ప అదృష్టం అని రాష్ట్ర పురోహిత పరిషత్ అధ్యక్షుడు చల్లా రామారావు అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ వేటపాలెం ఆధ్వర్యంలో శనివారం మండలంలోని జాండ్రపేట భ్రమరాంబ



సమేత నాగలింగేశ్వర స్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా హాజరైన చల్లా రామారావు మాట్లాడుతూ వేటపాలెం రోటరీ క్లబ్ సేవలను కొనియాడుతూ రానున్న రోజుల్లో మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలు పేదలకు అందజేయాలని ఆకాంక్షించారు. అనంతరం క్లబ్ అధ్యక్షుడు బట్ట మోహనరావు, చల్లా రామారావును దుశ్శాలవాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి ఏవీ సురేష్‌బాబు, గుత్తి పరంజ్యోతి, రోహిణికుమార్ తదితరులున్నారు.

# జగనన్నతోనే పేదల అభ్యున్నతి సాధ్యం

- సేవకునిలా వచ్చా... ఆశీర్వదించండి
- బ్రహ్మరథం పట్టిన వైసిపి శ్రేణులు
- పూలవర్షంతో ఘన స్వాగతం పలికిన వైసిపి కార్యకర్తలు
- జనసంద్రంలో చంద్రశేఖరుని ఆత్మీయ సభ
- వ్యక్తుల తరలివచ్చిన వైసిపి శ్రేణులు కార్యకర్తలు అండగా ఉంటా
- సమస్యలను భుజానికి ఎత్తుకుంటా
- దళితులకు అండ వైసిపి జెండా : తాటిపర్తి చంద్రశేఖర్



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఎర్రగొండపాలెం సమన్వయకర్త తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. శనివారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నూతనముగా నియమించబడ్డ ఎర్రగొండపాలెం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తాటిపర్తి చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా హాజరై కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించడంలో భాగంగా స్థానిక మార్కెట్ యార్డు సెంటర్ నుండి భారీగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ముఖ్యంగా వందల మంది యువకులు బైకులపై పార్టీ జెండాలను కట్టుకొని డిజె సౌండ్ల మధ్య తమ యొక్క వైసీపీ నినాదాలతో పట్టణంలోని బజార్లలో మారు మోగుకుంటూ బాణా సంచాలు కాల్చుకుంటూ స్థానిక నటరాజ్







సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి నటరాజు సెంటర్ నందు డాక్టర్ వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి జై జగన్ అంటూ నినాదాలు చేసుకుంటూ, గాంధీ మహాత్ముడు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పొట్టి శ్రీరాములు వాల్మీకి మహర్షివిగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్థానికంగా ఏర్పాటు చేసినటువంటి శివసదనంలోని సభా ప్రాంగణమునకు భారీగా తరలి వెళ్లారు. స్థానిక శివసదనము నందు ఏర్పాటు చేసినటువంటి సభా వేదికపైకి స్థానిక మండల కన్వీనర్ గంట వెంకట రమణారెడ్డి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఇన్చార్జి తాడిపర్తి చంద్రశేఖర్ కు మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు ఘనంగా పూలమాలలు వేసి సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కొరకు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని అందులో భాగంగానే వాలంటీర్ వ్యవస్థను తీసుకువచ్చి ప్రతి ఒక్క కుటుంబానికి ఇబ్బందులు లేకుండా వారి యొక్క సమస్యల పరిష్కారం కొరకు అనునిత్యం వారి దగ్గరే ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తూ వారికి ఏ విధమైన ప్రభుత్వ పథకాలు కావాలన్నా వారే దగ్గరుండి వారికి చేర్చే విధానం ఎంతో బేస్ అయిన వ్యవస్థ అని ఆయనతెలిపారు.కనుక ప్రభుత్వం చేసిన మంచి పనులను గుర్తించి ప్రభుత్వానికి తిరిగి ఓటు వేయాలని చేసిన పనులనే ప్రామాణికంగా తీసుకొని ఓటు వేయాలని అనే దమ్మున్న నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని ఆయన కొనియాడారు.

**సమస్యలను భుజానికి ఎత్తుకుంటా.. పరిష్కారానికి పరిగెత్తుతా...**

ఈ సందర్భంగా సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తాటి పర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ ముఖ్యంగా పశ్చిమ ప్రకాశంలో ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో మంచినీటి సమస్య అధికంగా ఉన్నదని ఈ సమస్య పట్ల అన్ని గ్రామాలలో పార్టీ కార్యకర్తలు నాయకులు సూచనల మేరకు ఈ సమస్యను భుజానికి ఎత్తుకొని వాటి సత్వర పరిష్కారం కొరకు పరిగెత్తి పనిచేస్తానని కార్యకర్తలకు హామీ ఇచ్చారు. అదేవిధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సామాన్య కార్యకర్తలను గుర్తుంచుకొని సామాన్యులకే రాజ్యాధికారం అనే దిశలో పయనిస్తూ నియమించారంటే దీనికి తార్కాణం నేనేనని కార్యకర్తలకు జగన్మోహన్ రెడ్డి చేసేటువంటి పని విధానం గురించి వివరించారు. ముఖ్యంగా ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని అందులో భాగంగానే కొనసాగింపుగా అవసరమైన అన్ని అభివృద్ధి కార్యక్రమాలకు ప్రయత్నాలు కొనసాగిస్తానని అదేవిధంగా మన ప్రాంతానికి వరప్రసాదినీయైన వెలుగొండ ప్రాజెక్టు పూర్తయితే ఇక్కడ పరిస్థితులు పూర్తిగా మారుతాయని చెప్పారు. అదేవిధంగా ఈ నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలకు లోటు లేదని ఎక్కడైనా ఏవైనా చిన్నచిన్న సమస్యలు పొరపొచ్చాలు ఉన్నా అందరినీ సమన్వయ పరచుకొని అందరి సూచనలను తీసుకొని వారి యొక్క ఆలోచనల మేరకే కార్యక్రమాలు రూపొందించుకోవడం పార్టీ అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని ఆయన కార్యకర్తలకు భరోసా ఇచ్చారు.ప్రస్తుతం నెలకొన్న మంచినీటి ఎద్దడి సమస్యపై త్వరితగతిన అధికారులతో చర్చించి ప్రభుత్వపరంగా సమస్య పరిష్కారము కొరకు కృషి చేస్తానని ఆయన కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమానికి వేలాదిగా వచ్చిన కార్యకర్తలు అందరికి చంద్రశేఖర్ అభినందనలు తెలియజేశారు.

.కార్యక్రమంలో.ఎంపీపీ గుమ్మ పద్మజ యల్లేష్, దోర్నాల సర్పంచ్ చిత్తూరు హారిక, మాజీ జెడ్పిటిసి అమ్మిరెడ్డి రామిరెడ్డి, రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ మజీద్, పెద్దారవీడు మండల నాయకుడు దుగ్గెంపూడి వెంకటరెడ్డి, త్రిపురాంతకం మాజీ ఎంపీపీ ఆళ్ల ఆంజనేయులు రెడ్డి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి. బొమ్మలాపురం ఎంపీటీసీ భర్తలు కిక్కురి నారాయణరెడ్డి, పొందుగుల వెంకటేశ్వర్ రెడ్డి, చిన్నగుడిపాడు ఎంపిటిసి రాజకృష్ణ, ఎంపీటీసీ భూమని ఆవులయ్య, గంట గురవారెడ్డి, సింగల్ విండోఅధ్యక్షుడు వెన్న కాశిరెడ్డి, దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ డి.ఖాసిం వలి, దోర్నాల ఉపసర్పంచ్ రసూల్, సొసైటీ ప్రెసిడెంట్ వెన్న కాశిరెడ్డి, నల్లగొండ సర్పంచి ఎం.నాగమణి, ఎం.తిరుపతిరావు, మాజీ వైస్ ఎంపీపీ యక్కంటి వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీపీ జోగి వెంకటనారాయణ, చిన్న గుడిపాడు సర్పంచి వల్లపునేని పవన్ కుమార్, వెన్న పాండురంగారెడ్డి, గుంటూరు అమ్మి రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, పి.మల్లికార్జునరావు, ఎం.రమణయ్య, అల్లు వెంకటరమణారెడ్డి, యక్కంటి సుబ్బారెడ్డి, చిట్యాల రమణారెడ్డి, డి.సురేషు, అల్లు రాంభూపాల్ రెడ్డి, అల్లు ఆంజనేయ రెడ్డి, అల్లు వెంకటేశ్వర్ రెడ్డి, వైయస్సార్ సిపి నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు ఆశీర్వచనాలు

చీరాల రూరల్, మేజర్ న్యూస్: శాసన సభ్యుడు కరణం బలరాం కృష్ణమూర్తి నూతన వధూవరులకు తన విలువైన ఆశీర్వచనాలు అందజేశారు. మండలంలోని తోటివారి పాలెం గ్రామానికి చెందిన నాదెండ్ల సుధాకర్‌రావు కుమారుడు అయిన విజయ్‌కి కోర్చాణిల వివాహ వేడుక శనివారం జరుగుతుండగా ముఖ్య అతిధిగా కరణం బలరాం కృష్ణమూర్తి



హాజరయ్యారు. ఈ సందర్భంగా వివాహ బంధంతో ఒక్కటైన నూతన వధూవరులను కరణం బలరాం అక్షింతలు వేసి, ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జంజనం శ్రీనివాసరావు, నాదెండ్ల కోటేశ్వరరావు, కట్టా గంగయ్య, దంతం హనుమంతు, ప్రతాప్, సుకీర్తన పాల్గొన్నారు.

## ఉద్యోగ భద్రత కల్పించేంత వరకు సమ్మె

కారంచేడు, మేజర్ న్యూస్: అంగన్‌వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించేంత వరకు సమ్మె కొనసాగించే నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని కొండయ్య అన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద శనివారం 40వ రోజు సమ్మెను మండల అంగన్‌వాడీ కార్యకర్తలు కొనసాగించారు. ఈ సందర్భంగా సమ్మెకు మద్దతు తెలుపుతూ కొండయ్య మాట్లాడుతూ అనేక ఇబ్బందుల మధ్య సమ్మెను కొనసాగిస్తూ అంగన్‌వాడీ చేస్తున్న కృషి ఆదర్శణీయమని కొనియాడారు. ఉద్యోగాలు పర్మినెంట్ చేసేంత వరకు సమ్మెను కొనసాగిస్తామని అంగన్‌వాడీ కార్యకర్తల నాయకులు అనిత తెలిపారు. ఈ కార్యక్రమంలో హఫీజ్, కళ్యాణి, శ్రీదేవి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## దామచర్లకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన వెంకటేష్ యాదవ్



ఒంగోలు, మేజర్‌న్యూస్:మాజీ శాసనసభ్యులు, తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్‌కు ప్రముఖ వ్యాపారవేత్త బైనబోయిన వెంకటేష్ యాదవ్ జన్మదిన శుభా కాంక్షలు తెలియజేశారు. ఒంగోలు లోని టిడిపి అసెంబ్లీ కార్యాలయంలో దామచర్లను కలిసి పుష్ప గుచ్ఛం అంద జేశారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## దామచర్లకి తిరుపతిరెడ్డి జన్మదిన శుభాకాంక్షలు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: ఒంగోలులో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకుడు ఒంగోలు నియోజకవర్గ ఇన్చార్జ్ దామచర్ల జనార్ధన్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమంతుని పాడు మాజీ మండల పార్టీ అధ్యక్షులు గాయం తిరుపతిరెడ్డి, ఉస్తేల బెంజి కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## 28న బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్‌కు ఎంపిక ప్రక్రియ

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా షటిల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ వార్షిక బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ ఎంపిక ట్రయల్స్ నిర్వహించనుంది. ప్రకాశం జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జనవరి 28న లార్డ్ కృష్ణ బ్యాడ్మింటన్ అకాడమీ సహకారంతో టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని ప్రెసిడెంట్ జేఎస్ లక్ష్మణ్ రెడ్డి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. వయసు పరిమితి 35 సంవత్సరాలు పైబడిన వారు మాత్రమే అన్నారు. రాజమహేంద్రవరంలో జరగనున్న నాల్గవ రాబోయే ఏపి స్టేట్ వెటరన్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్‌లకు ఈ ఎంపిక ప్రక్రియ జరుగుతుందని పేర్కొన్నారు. ఛైర్మన్ ఎ. మురళీ కృష్ణ, సెక్రటరీ పి. విజయకృష్ణ, ట్రెజరర్ అశోక్ రెడ్డి తెలియజేశారు.

# తెదేపా మేనిఫెస్టోలో మహిళలకు అగ్రస్థానం: ఎమ్మెల్యే గొట్టిపాటి

### ఒకటవ వార్డులో బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ





అద్దంకి, మేజర్‌న్యూస్: తెలుగుదేశంపార్టీ మేనిఫెస్టోలో మహిళలకు అగ్రస్థానం కల్పించడం జరిగిందని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టా త్మకంగా నిర్వహిస్తున్న బాబు ష్యూరిటి భవిష్యత్తు కు గ్యారెంటీ కార్యక్రమం పట్టణంలోని ఒకటో వార్డులో శనివారం సాయంత్రం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరై ఇంటింటికి పర్యటించి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేయబోయే పథకాల గురించి వివరిం చారు. ఈ సందర్భంగా వచ్చిన ఎమ్మెల్యే గొట్టి పాటి రవికుమార్‌కు స్థానిక మహిళలు హార తులతో ఘన స్వాగతం పలికారు.

అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ 58 నెలల జగన్‌రెడ్డి పాలన దోపిడీ, దౌర్జన్యాలు, దుర్మా ర్గాలు, విధ్వంసం, వంచనకు ప్రతిరూపం అని అన్నారు. పేదల కోసం పేదల కడుపు నింపడం కోసం చంద్రబాబు తెచ్చిన అన్న క్యాంటీన్లు పండగలకు ఇచ్చిన కానుకలు, పెళ్ళికానుకలు వంటి పథకాలను అమలు చేస్తే, అలాంటి పథకాలను జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత తొలగించారని అలాంటి వ్యక్తి పేదల పక్షపాతి ఎలా అవుతారని ఎమ్మెల్యే ప్రశ్నిం చారు. జగన్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక పేదల సొంతింటి కల పెనుబారంగా తయారైందని అధికారంలోకి రావడం కోసం నోటికొచ్చిన అబద్ధాలు చెప్పిన ముఖ్యమంత్రి ఇప్పుడు ఇల్లు కట్టి ఇవ్వడానికి నానా తంటాలు పడుతున్నాడని అన్నారు. పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు చేపట్టిన శాశ్వత మంచినీటి పథకానికి తెలుగుదేశం పార్టీ హయాంలో తాను ఎనభై నాలుగు కోట్ల రూపాయలు మంజూరు చేయించానని కానీ నేటికీ పనులు పూర్తి కాకపోవటం ప్రజల పట్ల బాధ్యత ఏ పాటిదో అర్థం చేసుకోవచ్చని అన్నారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత తెలుగుదేశం ప్రభుత్వంలో నిర్మితమైన గృహాలకు రంగులు వేసుకోవడం, శిలాఫలకాలు పెట్టు కోవడం మినహా చేసిన అభివృద్ధి శూన్యమని దుయ్య బట్టారు.

ఈ కార్యక్రమంలో ముందుగా తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో మహిళలకు అగ్ర భాగం కల్పించడం పట్ల కృతజ్ఞతగా ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ చే కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయ కులు కార్యకర్తలు అనుబంధ విభాగాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

## సూర్య క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కేసన శంకరరావు

ఒంగోలు, మేజర్‌న్యూస్: నేటి దినపత్రికసూర్య 2024 నూతన క్యాలెండర్‌ను ఏపి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు ఆవిష్క రించారు. శనివారం ఒంగోలు వచ్చిన ఆయన సంఘ జిల్లా కార్యాలయంలో సంఘ సభ్యుల మధ్య ఆవిష్కరించారు. బడుగుల పత్రిక సూర్య అని అన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తున్న సూర్యకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఉరవడితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. బీసీ సంఘానికి వెన్నుదన్నుగా ఉన్న సూర్య యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు బలగాని ఆంజనేయులు, జిల్లా బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ అజీజ్, అధికార ప్రతినిధి దేవ రంపాటి శ్రీదేవి, జిల్లా మహిళా అధ్యక్షురాలు కెవి శేషమ్మ, నగర ప్రధాన కార్యదర్శి దర్శి పోతులూరి శివబ్రహ్మాచారి, వి.గోవింద్ పాల్గొన్నారు.



# విభేదాలు లేవు కలిసికట్టుగా పనిచేస్తాం : ఎంపీపీలు జడ్పీటీసీలు సర్పంచులు

### అధిష్టానం ప్రకటించిన దద్దాల నారాయణ యాదవ్ గెలుపు కోసం కృషి చేస్తాం :వెలిగండ్ల జడ్పిటిసి గుంటక తిరపతిరెడ్డి



పిసిపల్లి, మేజర్‌న్యూస్:అందరం కలిసికట్టుగా పనిచేస్తాం- ప్రకాశం జిల్లా పిడిసిసి బ్యాంక్ ఛైర్మన్ ప్రసాద్ రెడ్డి జగనన్న ప్రకటించిన అభ్యర్థికే మా సంపూర్ణ మద్దతు - పిసిపల్లి ఎంపీపీ అత్యల జఫన్యా వైసిపి కనిగిరి అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్‌కి ఘన స్వాగతం పలికేందుకు కనిగిరి నియోజకవర్గం ప్రజలు సిద్ధంగా ఉన్నారు. వెలిగండ్ల మాజీ జెడ్పిటిసి తిరుపతిరెడ్డి, పీసీ పల్లి మండల వైయస్సార్ సిపి నాయకులు కనిగిరి అభ్యర్థిగా నారాయణ యాదవ్ గారి నియామకాన్ని హర్షిస్తున్నారు- పీసీపల్లి జడ్పిటిసి (భర్త) ఓకే రెడ్డి, వెలిగండ్ల మండలం నుండి వైసిపి పార్టీకి అత్యధిక మెజార్టీ తీసుకువస్తాం -మాజీ సింగిల్ విండో ఛైర్మన్ సుబ్రహ్మణ్యం సామాజిక న్యాయానికి నిలువెత్తు నిదర్శనం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి- వైసీపీ దళిత నేత కటికల వెంకటరత్నం కనిగిరి నియోజకవర్గంలో ప్రతి కులానికి రాజ్యాధికారంలో భాగస్వాములు చేసిన ఘనత వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి దక్కుతుంది- వైసీపీ దళిత నేత కటికల వెంకటరత్నం దళిత బహుజనులు అందరూ దద్దాల నారాయణ యాదవ్ గారి అభ్యర్థిత్వాన్ని స్వాగతిస్తున్నారు- దళిత నేత కటికల వెంకటరత్నం జగనన్న ప్రకటించిన అభ్యర్థిని అఖండ మెజార్టీతో గెలిపిస్తాం.

**అందరం కలిసే ఉన్నాం చిన్నచిన్న విభేదాలన్నీ తొలగిపోతాయి.**

కనిగిరి నియోజకవర్గ వైసిపి కంచుకోట -కనిగిరి జెడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు పలువురు సర్పంచులు నాయకులు మాట్లాడుతూ అందరం ఏకతాటిపైకి వచ్చి జగనన్న పంపించిన అద్దాల నారాయణ యాదవ్ మెజార్టీతో గెలిపించుకొని జగనన్నకి గిఫ్టుగా ఇస్తామని తెలియజేశారు.

## ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్షలు

దొనకొండ, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దొనకొండలోని జిల్లా పరిషత్ హైస్కూల్ నందు నవోదయ ప్రవేశ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి.

ఈ పరీక్షలకు దొనకొండ కురిచేడు తర్లపాడు మండలాల్లోని వివిధ పాఠశాల నుంచి 264 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 174మంది మాత్రమే పరీక్షలకు హాజరయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామాంజనేయులు తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## యువత క్రీడల్లో రాణించాలి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కుడుముల కుంట్ల గ్రామంలో కనిగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి అధ్యక్షతన నియోజకవర్గస్థాయి క్రికెట్ మ్యాచ్ నిర్వహించటం జరిగినది. ఈ మ్యాచ్లో ప్రధమ బహుమతి సాధించిన కుడుములకుంట్ల కెప్టెన్ సానికొమ్ము నాగార్జున రెడ్డికి ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి రూ.20వేలు అందచేయడం జరిగినది. ద్వితీయ ప్రైజ్ రంగం గుంట్ల గ్రామానికి చెందిన టీంకు రూ.15వేలు ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి బహుమతి ప్రదానం చేయటం జరిగినది. మూడవ ప్రైస్ వేములపాడు గ్రామానికి చెందిన రూ.10వేలు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి బహుమతి ప్రదానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు గాయం రామిరెడ్డి, సానికొమ్ము బ్రహ్మారెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, నాగూరి కోటయ్య, కుడుముల కుంట గ్రామ తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

## గునుపూడి ఆధ్వర్యంలో ఘనంగా జనార్ధన్ పుట్టినరోజు వేడుకలు

– దామచర్ల భారీ జన్మదిన కేక్‌ను కట్ చేసిన గునుపూడి

– పంచాయతీ కార్మికులకు చీరలు పంపిణీ

పొదిలి,మేజర్‌న్యూస్:టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ ఆధ్వర్యంలో శనివారం దర్శిరోడ్డులోని గునుపూడి నివాసంలో ఒంగోలు మాజీ శాసనసభ్యులు,టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ పుట్టినరోజు



వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్భంగా జనార్ధన్ పుట్టినరోజు కేక్‌ను గునుపూడి కట్ చేసి అభిమానుకు పంచిపెట్టారు.జనార్ధన్ పుట్టినరోజు సంధర్భంగా పంచాయతీ కార్మికులకు చీరలను అందజేశారు. అనంతరం ఒంగోలులోని టిడిపి కార్యాలయంలో కలిసి బొకే అందించి పుట్టినరోజు



శుభాకాంక్షలు తెలియజేశారు.నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.భవిష్యత్తు మరిన్ని ఉన్నత పదవులు పొంది ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని



కోరారు.కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కాటూరి పెద్దబాబు,టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్,జిల్లా కార్యదర్శి యర్రంరెడ్డి వెంకటరెడ్డి,పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్,మాజీ శివాలయం ఛైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు,జిల్లా లీగల్‌సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ షబ్బీర్,సోమిశెట్టి శ్రీదేవి,సోమిశెట్టి చిరంజీవి,మాజీ టిఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి షేక్ షబ్బీర్,మాజీ వార్డు సభ్యులు షేక్ షాహిద్,జ్యోతి మల్లికార్జున,సరైనోడు,ముని శ్రీను,సామి రాజా,భూమా రాంబాబు,మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## యు.టి.ఎఫ్ ఆర్థిక బకాయిలు చెల్లించాలని నిరసన ర్యాలీ

దర్శి, మేజర్‌న్యూస్: యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డి.వెంకటరెడ్డి అధ్యక్షతన దరిశి యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయం నుండి గడియారం స్తంభం సెంటర్ వరకు ఉద్యోగులు ఉపాధ్యాయుల బకాయిలు చెల్లించాలని



నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా యుటిఎఫ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి మీగడ వెంకటేశ్వర రెడ్డి హాజరై సిపిఎస్ ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన పిఆర్సి, డిఏ బకాయిలు ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు చెల్లించాలని, జడ్పిపిఎఫ్,ఏపీ జిఎల్ఐ లోన్లు క్లోజర్లు వెంటనే మంజూరు చేయాలని, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన 185 నెలల డిఏ బకాయిలు చెల్లించాలని, సంపాదిత సెలవులు సంబంధించిన నగదు చెల్లించాలని కోరారు. ప్రతి నెల ఒకటవ తేదీన జీతాలు చెల్లించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ గ్రాడ్యుటీ, కమిటేషన్ రిటైర్డ్ అయ్యే రోజునే చెల్లించాలని నిరుద్యోగులకు రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ కోసం మెగా డీఎస్సీ నిర్వహించాలని, ఉద్యోగులు ఉపాధ్యాయులకు 30 శాతం ఫిట్మెంట్‌తో పిఆర్సిని ప్రకటించాలని, డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు షేక్ అబ్దుల్ హై, జిల్లా కార్యదర్శి రాజశేఖర్, దర్శి, దొనకొండ, కురిచేడు, ముండ్లమూరు, తాళ్ళూరు మండలాల బాధ్యులు మీనిగ శ్రీను, ఖాసిం, రోశయ్య, వెంకటరెడ్డి, గోగుల కోటేశ్వర రావు, దేవరాజు పాల్గొన్నారు.

## వైకాపా రాక్షస పాలనకు ప్రజలు చరమగీతం పాడాలి

– బాబు ష్యూరిటీ,భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో మార్కాపురం మాజీ శాసన సభ్యులు కందుల







పొదిలి,మేజర్‌న్యూస్: వైకాపా రాక్షస పాలనకు రానున్న ఎన్నికల్లో చరమగీతం పాడాలని మార్కాపురం మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి కందుల నారాయణరెడ్డి కోరారు.శనివారం స్థానిక 12వ వార్డులో టిడిపి పట్టణ మైనార్టీసెల్ కార్యదర్శి షేక్ మౌలాలీ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో పాల్గొన్న కందులకు మహిళలు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు.నాయకులు కందులకు పూలమాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.ఈ సంధర్భంగా కందుల మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రాన్ని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి సర్వనాశనం చేశారని విమర్శించారు.రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలన్నారు.

తనకు ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం కల్పిస్తే నియోజవర్గ ప్రజల కష్టాలు తీరుస్తానని హామీనిచ్చారు.కార్యక్రమంలో కందుల కుమారుడు కందుల విగ్నేష్‌రెడ్డి, మండల కన్వినర్ మీగడ ఓబులరెడ్డి,పట్టణ కన్వినర్ ముల్లా ఖుద్దూస్,జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్,టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి షేక్ గౌస్‌బాష,రాష్ట్ర లీగల్‌సెల్ కార్యదర్శి ఎస్ఎం బాష,జిల్లా లీగల్‌సెల్ అధికార ప్రతినిధి షేక్ షబ్బీర్, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను,మాజీ ఎంపిటిసిల ఇమాంసాహెబ్,మహిళా నాయకులు షేక్ షహనాజ్‌బేగం,షేక్ మెహరున్నీసాబేగం,మాజీ టిఎన్ఎస్ఎఫ్ నాయకులు షేక్ షబ్బీర్,మాజీ వార్డు సభ్యులు జ్యోతి మల్లికార్జున,షేక్ షాహిద్,వీరిశెట్టి సురేష్,షేక్ మౌలాలి,ముల్లా ఖయ్యుం,ముల్లా బుచ్చిబాబు,ముల్లా రబ్బానీ,ఖల్ నాయక్,షేక్ అల్లబకాష్,యూత్ నాయకులు షేక్ కాలేషా,మొహ్మద్,ముక్కెర కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

**టిడిపిని అధికారంలోకి బూత్‌కమిటీ సభ్యులు కష్టపడాలి...**

రానున్న ఎన్నికల్లో టిడిపిని అధికారంలోకి తెచ్చేందుకు బూత్ కమిటీ సభ్యులు కష్టపడాలని మార్కాపురం మాజీ శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి అన్నారు.శనివారం పట్టణంలోని 6,7,8 వార్డుల బూత్ కమిటీ ,వార్డు కమిటీ సభ్యులతో సమేవేశమయ్యారు.కార్యక్రమంలో బూత్ కమిటీ సభ్యులు,వార్డు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మెప్మా సిబ్బందికి హ్యాండ్ వాష్ బాటిల్స్ పంపిణీ

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తి పట్టణంలోని మెప్మా కార్యాలయంలో శ్రీ అభయ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు మద్దాళి మాధవరావు ఆధ్వర్యంలో శనివారం హ్యాండ్ వాష్ బాటిల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదిగా హాజరైన జిల్లా మెప్మా ప్రాజెక్టు డైరెక్టరు రవికుమార్ హాజరై మాట్లాడుతూ ప్రతి మనిషి ఆరోగ్యాన్ని కాపాడుకునే విధంగా పరిశుభ్రత మీద



అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా మెప్మా సిబ్బందికి శ్రీ అభయ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా.మద్దాళి మాధవరావు ఉచితంగా హ్యాండ్ వాష్ బాటిల్స్ ఇవ్వటం పట్ల మద్దాళి మాధవరావును అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు మద్దాళి మాధవరావు మాట్లాడుతూ మెప్మా కార్యాలయానికి తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా టెక్నికల్ శాఖ ప్రతినిధి శ్యామలాదేవి, చీమకుర్తి మెప్మా సిటీ మిషన్ మేనేజరు సంపత్, డిఇఓ ఆలూరు చిరంజీవి మరియు మెప్మా ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గొర్రెలకాపరికి 50 శాతం సబ్సీడీ రుణాలు ఇవ్వాలి

– రాష్ట్ర కార్యదర్శి కిలారి పెద్దబ్బాయి

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః ప్రతి గొర్రెలకాపరికి 50 శాతం సబ్సీడీ రుణాలు ఇవ్వాలని రాష్ట్ర కార్యదర్శి కిలారి పెద్దబ్బాయి, జిల్లా కార్యదర్శి తోట తిరుపతిరావు



రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం చీమకుర్తి పట్టణంలోని దాచూరి రామిరెడ్డి భవన్ (యుటిఎఫ్ భవన్)లో ఏపి గొర్రెలు మేకల పెంపకందార్ల సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయి గొర్రెలకాపరులకు అవగాహన తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి మండల అద్యక్ష,కార్యదర్శులు తాళ్లూరి శ్రీనివాసరావు, బొడ్డు రామమూర్తి, జిల్లా కమిటీ నాయకులు బొడ్డు రామరాజు, బొమ్మనబోయిన శివయ్య, కండే బాలకృష్ణ, ఎం.శివయ్య, మువ్వా శ్రీను, కొండరాజ్ జయరాం తదితరులు పాల్గొన్నారు

## పుష్పాలంకరణ వేడుకకు హాజరైన ఇన్చార్జి హనిమిరెడ్డి



అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి పట్టణానికి చెందిన ఓడిగినేని అనిల్ తేజస్విని పెద్ద కుమార్తె జోష్ణవి ఓనీల బహుకరణ వేడుక పట్టణంలోని గీతా మందిరం నందు శనివారం జరిగింది. ఈ వేడుకలకు వైఎస్ఆర్సిపి అద్దంకి నియోజకవర్గం ఇంచార్జ్ పానెం హనిమి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై చిన్నారి జోష్ణవిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు లక్కెన బోయిన రవికుమార్, కన్నెబోయిన బాల వీరయ్య, గుంజి కోటేశ్వరరావు, కొమ్మాలపాటి సుధీర్, ఉడత్తు సురేష్, నర్రావుల కొండలు,సుధాకర్ రెడ్డి, భాస్కర్ రావు, విజయ్, చిరంజీవి, తదితరులున్నారు.

## అంగన్‌వాడీల వేతనాలు పెంచాలని రాస్తారోకో

దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలో 40వ రోజు అంగన్‌వాడీలకు వేతనాలు పెంచాలని సమ్మెలో భాగంగా గడియారం సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించారు. దీనితో ఎత్తున ట్రాఫిక్ స్థంభించింది. సిఐటియు,



ఎఐటియుసి, ప్రజా సంఘాలు, దళిత, బి.సి సంఘాల నాయకులు తాండవ రంగారావు, కోటంశెట్టి హనుమంతరావు, గర్నిపూడి ప్రేమ్ కుమార్, అన్నవరపు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 40 రోజులుగా ముఖ్యమంత్రి ఇచ్చిన వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చి అమలు చేయకుండా రోడ్డు పాలు చేశారని విమర్శించారు. ట్రాఫిక్ పెద్ద ఎత్తున స్థంభించి పోవడంతో పోలీసులు వచ్చి నాయకులకు అరెస్టు చేసే ప్రయత్నం చేయగా అంగన్ వాడీలు అడ్డుపడి వాధనకు దిగారు. దినితో పోలీసు వెనుకడుగు వేశారు. ప్రజలంతా అంగన్‌వాడీలకు మద్దతుగా నిలిచారని ఇప్పటికైనా ముఖ్యమంత్రి దిగివచ్చి వేతనాలు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ రాస్తారోకోలో యూనియన్ ప్రజా సంఘాల నాయకులు ఉప్పుటూరి నాగరాజు, ఉప్పు నారాయణ, సందు వెంకటేశ్వరావు, ఆదినారాయణ, ఈమని నాగేశ్వరావు, షేక్ కాలే బాషా, అంగన్‌వాడీ నాయకులు తిరపతమ్మ, అజిత, నాగమణి, బాలమ్మ, వెంకట రమణ, విశ్వవాణి, మల్లేశ్వరి, పార్వతి, రంగమ్మ పాల్గొన్నారు.